నాలుగు పేజీలు జి.టి. 0—1—0

గోలకొండపత్రిక
సంవత్సరి చందా బి.టి. రు. 25— 0—0
ఆరుమాసముల చందా „ 13— 0—0
మూడు మాసముల „ 6—12—0
మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు
మే నేజరు
గోలకొండ పత్రిక

గోలకొండపత్రిక

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

స్థాపితము 1925 రిజిష్టర్డ్ H నెం. 45 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ. | సంపుటము 8 సంచిక 107

హైద్రాబాద్ 12-5-55 గురువారం

నాల్గు అగ్రరాజ్యాల సమావేశం

వాషింగ్టన్, మే 11

నాలుగు అగ్రరాజ్యాల సమావేశం అన్నతీస్థాయిలో జరుగలదు కావున దానిలో సోవియట్ నాయకుల అభిప్రాయాలు వారి ప్రపంచ శాంతికై ఎంతవరకు పనిచేయగలుగుతున్నది వ్యక్తం కాగలదని నేడు పత్రికా సమావేశంలో జనరల్ హెచ్. హెచ్. అభిప్రాయపడినారు

ఇట్టి సమావేశాలవల్ల వెంటనే ఫలితాలు సాధ్యమని తాము ఆశించడం లేదని ప్రపంచ సమస్యల విషయమై అగ్రరాజ్యాల దృక్పథాల ఇట్టి సమావేశాలలో స్పష్టంగా అర్థం చేసుకొనడం జరుగగలదని అన్నారు (యు పి-బి)

సాంఘిక ఆర్థిక అసమానత్వాల నిర్మూలన

స్వల్పకాలంలో సాధ్యం కాదని శ్రీసంజీవయ్య వివరణ

హైద్రాబాద్, మే 10

హరిజనులు ఇతర వెనుకబడిన తరగతులకు రాజ్యాంగం ఇస్తున్న ప్రస్తుత రిజర్వేషన్ కాలం చాలదని ఇది కనీసం ఇంకొక పదిసంవత్సరాలకు పొడిగింపబడవలెనని ఆంధ్ర హరిజన మంత్రి డి. సంజీవయ్య ఇక్కడ వాదించారు.

ఆంధ్రప్రభుత్వ సచివాలయ మంత్రి శ్రీ సంజీవయ్య హైద్రాబాద్ ఎమ్. ఎల్. ఏ. ల సమావేశంలో మేడుమాట్లాడుతూ రాష్ట్ర శాసనసభలకు మరియు పార్లమెంటు నిబంధనలు సభ్యుల సమావేశం శ్రీ జగజీవన్ రామ్ అధ్యక్షతన జరుగవలెనని రాజ్యాంగం రిజర్వేషన్లకై ఇచ్చే కాలపరిమితిని హెచ్చించుటకు ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేయబడవలెనని సలహా ఇచ్చారు విద్యార్థుల కలలుకు ఆర్థిక ఇబ్బందులు సాంఘిక అసమానత్వాలు కేవలం శాసనాలవల్ల తొలగింపబడవని కొన్ని తరాలవల్లనే సాధ్యమని ఈ లోపాలు క్షణకాలంలో నిర్మూలింపబడవని అస్పృశ్యత అనేది చట్టరీత్యా తొలగింపబడినా ఇంకా పెక్కు గ్రామాలలో ఇది ఉన్నదని హరిజనులు గూడా తమ వెనుకటి అలవాట్లు వదలుకోవాలని మిగతావారు వాస్తవిక దృక్పథాన్ని అలవరచుకొని మారిన పరిస్థితులకు అనుగుణంగా వర్తించుకోవాలని కోరారు. వారు ఇంకా ఇలా తెలిపారు

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి వెనుకబడిన తరగతుల పరిస్థితిని జాగ చేసి వారిని ఇతరవర్గాల స్థాయిలోనికి తెచ్చుటకు పెక్కురీతుల కృషి చేస్తున్నది వెనుకబడిన తరగతులలో తొలి చర్యగా అజ్ఞానాన్ని నిరక్షరాస్యతను నిర్మూలింపవలెను విద్య వీరిలో జాగృతిని కలిగించి సాంఘిక అసమానత్వాల దూరం చేసికొనుటకు తోడ్పడగలదు

హరిజన దేవాలయ ప్రవేశం నిషిద్ధం చేయుట లాంటివి ప్రధాన సమస్యల నుండి వీరిదృష్టిని మరొక వైపుకు త్రిప్పుటకు చేయుబడు ప్రయత్నాలేనని కొందరు విమర్శిస్తుండటంకద్దు దీనికి వ్యతిరేకంగా ఇట్టి నూతన అవకాశాల కలిగించుటకు ఉన్న దేవస్థానాలు ప్రోయి స్వేచ్ఛగా వీరు వ్యవహరించుటకు తోడ్పడగలవు

ఆంధ్ర ప్రభుత్వం హరిజనులు ఇతర వెనుకబడిన ప్రజల అభివృద్ధికై తమ కర్యలు తీసుకొన్నది ఈ సంవత్సరం ఒక కోటి రూపాయల వీరిపై వ్యయపరచబడినది.

ఆంధ్రలో తెలుగు ప్రాంతాలకు ఒకే పరిపాలనా యూనిట్ గా చేయుట విషయంలో భేదాభిప్రాయాలు లేవు విశాలాంధ్ర సమస్యను తెలంగాణా ఆంధ్ర ప్రజలు పరస్పరంకలసి తేల్చుకొనవలెను.

సాంఘిక సంక్షేమ డిప్యూటీ మంత్రి శంకర్ దేవ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు రిజర్వేషన్ ఎమ్ ఎల్ ఎల సంఘ కార్యదర్శి రామారావు ఈ ఆంధ్రమంత్రికి స్వాగతం చెప్పారు

ప్రాంతీయభాషా పరీక్షలఫలితాలు

హయ్యిద్రాబాద్, మే 11

1955 ఏప్రిల్ లో జరిగిన హయ్యర్ గ్రేడ్ లోయర్ గ్రేడ్ డిపార్టుమెంటల్ ప్రాంతీయ భాషాపరీక్షల ఫలితాలు యీ దినపత్రికలలో ప్రకటింపబడుతున్నాయి:

హయ్యర్ గ్రేడ్

తెలుగు 1 2 3 9 10 20 21 22 23 24 25 28 31 32 34 37 38 40 41 42 43 44 48 49 50 51 52 53 54 55 57 58 60 61 63 71 77 166 168

మరాఠీ 79 81 82 84 85 89 [redacted] 98 99 100 101 102 [redacted] 9 112 116 122 129 131 132 136 141

కన్నడ 142 143 144 146 147 148 151 153 155 157 158 164 165

తెలుగు 1 3 5 10 16 21 22 28 29 31 32 33 34 35 36 38 44 46 47 48 49 51 55 59 63 66 68 69 70 71 72 78 166 167

మరాఠీ 138

కన్నడ 163 164

మద్రాస్‌నగరం లోని ట్రాములు

మద్రాస్, మే 10

మద్రాస్ నగరంలో రోడ్లపై నాల్గు దశాబ్దాలుగ పైగా నడచిన ట్రామ్ కార్లు ఇక కాస్సింపబోవు వీటిని కొనివేసిన బొంబాయినంత్ర వీటిని మద్రాస్‌నగరం నుంచి తీసుకొనిపోవునని ప్రారంభించినది కార్మికులకు ట్రామ్‌కంపెనీ మేనేజ్‌మెంటుకు వచ్చిన వివాదంలో ఏప్రిల్ నెలనుండి ఇవి నడుపబడుటలేదు

(యు-పి-బి)

ఇండియా చేసుకొనే ఒప్పందాలు

ఇంగ్లీషుతోపాటు హిందీలో గూడా పత్రాలు వ్రాత

న్యూఢిల్లీ, మే 10

భారతదేశం ఇతర రాజ్యాలతో చేసుకొనే అన్ని ఒప్పందం పత్రాలు ఇంగ్లీషులోను, హిందీలోను ఆ ఒప్పందములలో భాగస్వాములగు ఇతర రాజ్యాల భాషలలోను వ్రాయబడగలవని తెలుస్తున్నది ప్రస్తుతం యిట్టి పిర్యాటు లేకుండెను-

జపాన్‌తో ఇటీవల చేసుకొనబడిన ఒప్పందంలో పత్రాలు ఇంగ్లీషు హిందీ జపాన్ భాషలలో వ్రాయబడినవి తొమ్మిదు భాషా పత్రాలపై అధికారుల సంతకాలు జరుగుతవి హిందీ, జపాన్ అనువాదాలలో ఎమైనా భేదాలు వస్తే ఇంగ్లీషుమాత్రమే అధికారిక మైనదిగా గ్రహింపబడగలదు

(యు-పి-బి)

పాక్ రాజ్యాంగ పరిషత్తు

నిర్మాణాన్ని గూర్చి పాక్ మంత్రివర్గ చర్చ

కరాచి, మే 11

పాకిస్థాన్ మంత్రి వర్గం నేడు సమావేశమై నూతన రాజ్యాంగ పరిషత్తు నిర్మాణానికి సంబంధించిన సమస్యల చర్చించినది

నిన్న కౌన్సిల్ కోర్టు ఇచ్చిన విచారణవల్ల కొన్ని క్రొత్త సమస్యలు ఉత్పన్నమైనవని వాటి పరిష్కారానికి పాక్ మంత్రి ఆలోచించవలసి వచ్చునని చెప్పబడుతున్నది

ఒకటి రెండురోజులలో ఈ మారిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎట్టి విధానాన్ని అవలంబించగలదో అధికారంగా వెల్లడి చేయబడగలదు

నూతన రాజ్యాంగ పరిషత్తుకు ఎట్టి సభ్యుని నామినేట్ చేసే అధికారం గవర్నర్ జనరల్‌కు లేదని పాక్ ఫెడరల్ కోర్టు అభిప్రాయపడినది కొండ ప్రాంతాల ఏజన్సీలు ప్రతినిధులను కరాచి నగరానికి ఒక ప్రతినిధి ఎన్నుకొనుటకు ఇందువల్ల వీరే మార్గాన్ని అన్వేషించవలసి ఉన్నది ఈ నూతన రాజ్యాంగ పరిషత్తు పూర్వంప్రకటింపబడినట్లు మరో కొత్త కరాచీలోనే సమావేశపరుపుచుండ నేటి మంత్రివర్గ సమావేశంలో గృహమంత్రి ఇస్కిందర్ మిర్జా పరిహద్దు రాష్ట్ర పరిస్థితిని వివరించారు ప్రస్తుత అఫ్గాన్, పాకిస్థాన్ విభేదాల నియ్యాలపక్క బ్రిటన్ యూనైటెడ్ స్టేట్సులు మధ్యవర్తిత్వాన్ని నెరపి తోడ్పడగలుగుతున్నదని తెలుస్తున్నది

పి-సి-సి— అధ్యక్షులు శ్రీ జె. వి. నర్సింగరావుగారు ఎ. ఐ. సి. సి. సమావేశానికిహాజరై మే 12వ తేదీనాడు నగరానికివస్తున్నారు

పాకిస్థాన్ మహిళలు

ఒకే భార్య కలవారికి ఓటు చేయుటకు సలహా

కైరో, మే 11

పాకిస్థాన్‌లో ముందుజరుగబోయే జనరల్ ఎన్నికలలో ఇద్దరు భార్యలు గల పార్లమెంటరీ అభ్యర్థులు దురదృష్టాన్ని ఎదుర్కొనవలసి రాగలదని చెప్పబడుచున్నది ఒకరికన్నా ఎక్కువమంది భార్యలుగలవారికి ఓటు వేయరాదని పాకిస్థాన్ మహిళలకు ఈజిప్టు మహిళానంస్థ జాయమరాలు లోరియా షఫీక్ సలహా ఇచ్చినది

ముస్లిం స్త్రీలకు విముక్తి కలిగించి వారి హక్కులకై పోరాడాలని ఈమె ఇచ్చిన పిలుపుకు పాకిస్థాన్ మహిళలు సుముఖంగా ఉన్నారు (యు పి బి)

అగ్రరాజ్యాల సమావేశానికి రష్యా సంసిద్ధత

ప్రపంచ ఉద్రిక్తతల తగ్గించుటకు దోహదమివ్వగలదని ఆశాభావం

బాన్, మే 11

నాలుగు అగ్రరాజ్యాల సమావేశం అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించి ప్రపంచ శాంతికి దోహదమివ్వగలదనే భావనతో ఈప్రతిపాదనను సోవియట్ ప్రభుత్వం బలపరుస్తున్నదని రష్యా పధాని మార్షల్ బుల్గానిన్ నేడన్నారు

తూర్పు ఐరోపా రాజ్యాల సమావేశంలో ఎమ్ బుల్గానిన్ ప్రసంగిస్తూ నాలుగు అగ్రరాజ్యాల సమావేశాన్ని గూర్చి సైద్ధాంతికాన్ని వెల్లడించారు వాస్తవంగా ఇట్టి సంప్రదింపులు అంతర్జాతీయ క్లిష్టతల తగ్గించాలని కోరారు

ఈ రాజ్యాలు జరుపుకున్న రక్షణ సంప్రదింపులలో సోవియట్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించినతతకు నాలుగు అగ్రరాజ్యాల అధినేతలు వారి విదేశాంగ మంత్రులతో సమావేశమవాలని అమెరికా బ్రిటన్ ఫ్రెంచి ప్రభుత్వాలు అందచేసిన లేఖను తమ ప్రభుత్వం చాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని తెలిపారు

ఆర్మనీపునరైక్యతకు అందరికీ అంగీకార యోగ్యమైనప్రశాంతికై ఒప్పందాన్ని సిద్ధంచేసుకొనుటకు సోవియట్ ప్రభుత్వంతోడ్పడగలదని ఎమ్ బుల్గానిన్ తెలిపి సంసిద్ధతను ప్రకటించారు

ప్రస్తుతం అంతర్జాతీయ ఉద్రిక్తతల తగ్గించుటకు ఆటంకంగా ఉన్నసమస్యల శాంతియుతంగా పరిష్కరించుకొనవచ్చునని తమ ప్రభుత్వం విశ్వసిస్తున్నదని వీరన్నారు

ఆర్మనీని ఆక్రమించిన నాలుగు రాజ్యాలు తమ సైన్యాల ఉపసంహరించి కొద్దిపాటి సైన్యాన్ని పూర్తి ఉపసంహరణకై ఒక ఒప్పందం తుదిరోజు వరకు ఉంచవచ్చునని అన్నారు

(యు పి బి)

కొనుగోలు శక్తిని హెచ్చించుడమే మనధ్యేయం

సమాజ వికాస, జాతీయాభివృద్ధి ప్రాజెక్టుల గూర్చి డాక్టర్ ఆర్. వి. రావు

హయ్యిద్రాబాద్, మే

కమ్యూనిటీ ప్రాజెక్టులు జాతీయ లేక నేషనల్ సర్వీస్ స్కీమ్ సర్వీస్ ప్లాన్ లయినా ప్రజల కొనుగోలుశక్తిని అభివృద్ధి పరచుటకు వారి జీవన పరిస్థితులను బాగుచేయుటకు ఉద్దేశించబడినవే కేవలం గ్రామస్తులకు పనులు చూపించడానికి ఇవి తోడ్పడగలవు అని సమాజ వికాస కార్యక్రమాల డ్యూయిన్ వాణిజ్య పరిశ్రమల డిప్యూటీడైరెక్టర్ ఆర్-జి- రావు గారు వివరించారు హిమాయత్ సాగర్‌లో శిక్షణ పొందుతున్న ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లనుద్దేశించి మాట్లాడుతూ వీరు గత శుక్రవారం ఇలా తెలిపారు

మనకు అందుబాటులోగల మరి నరుకు లేమిటో, అని ఎంతగా లభించగలవో లెక్కలను తయారు చేసుకొన్న గ్రామీణ పరిశ్రమల వికాసాభివృద్ధికై పథకము తయారుచేయ వీలవుతుంది కుటీర పరిశ్రమలు ఎదుర్కొనే ప్రధాన ఇబ్బందులు ఎవనగా ముడిసరుకుల కొరత ఉత్పత్తికి అవసరమైన సాధన సామగ్రి సాంకేతిక సహాయం మార్కెటింగ్ సౌకర్యాలు తగినంతగా లేకపోవుట మార్కెటింగ్ విషయమై వీలయినంతవరకు వాటిని ఆప్రాంతంలోనే అమ్మేలా చేసినను అని ఇతర చోట్లకు పంపబడే అవకాశాలుగూడా ఉండవలెను

చేనేత పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తనకృషి చేయుచున్నది దీనిపై 40 లక్షల రూపాయలు వ్యయపరచబడినవి నూనెగింజలు అగ్గిపెట్టెల తయారీ, చాపలు-తాళ్ళ అల్లకం చర్మ పరిశ్రమ, తేనెతయారీ, చేతికాగితం, కాటన్ జెల్లం ఉత్పత్తి మొదలగు వాటికై అఖిల భారత ఖాదీ మరియు గ్రామపరిశ్రమలబోర్డు వ్యక్తులకు, సంస్థలకు తమ సహాయాన్ని ఇస్తున్నది ఇదేకాథంగా అఖిలభారత చేతివృత్తుల బోర్డు గూడా తనసహాయాన్ని ఇవ్వగలదు (యు పి బి)

భాషా అల్పసంఖ్యాకుల ప్రయోజనాలకు రక్షణ

ఆంధ్ర ప్రతినిధి వర్గానికి కాంగ్రెస్ అధ్యక్షుని హామీ

జరంపురం, మే 11

భాషా అల్పసంఖ్యాకులకు వారి ప్రయోజనములకు కాంగ్రెస్ తగు రక్షణను ఇవ్వగలదని నేటి ఉదయం ఆంధ్ర ప్రతినిధివర్గమునకు కాంగ్రెస్ అధ్యక్షులు యు. ఎన్. ఢేబర్ హామీ ఇచ్చారు

రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్ సిఫారసులు పి విషయంగా ఉన్నట్టుతో భాషా అల్ప సంఖ్యాకులు ఉండక తప్పదని వారి విషయమై అఖిలభారత ప్రాతిపదికపై ఒక విధానం రూపొందింపబడగలదని శ్రీ ఢేబర్ అన్నారు అంతమాత్రాన ఇట్టి అల్పసంఖ్యాకులకు ప్రత్యేక సౌకర్యాలు కలిగింపబడి ప్రత్యేక తరగతిగా వారు పరిగణింపబడగలరని తలపడుతుందని వీరు సూచించారు ఇట్టిభాషా అల్పసంఖ్యాకులు ఏ రాష్ట్రంలోఉంటే ఆ రాష్ట్రవాసుల అభిప్రాయాలు వాటిశాలలో సరిపుచ్చుకొని వ్యవహరించాలి, ఆంధ్ర ప్రతినిధివర్గాన్ని ఓదీకరట్టవలసినదిగా కోరారు రాష్ట్రాల పునర్నిర్మాణ కమిషన్ సిఫారసులకొరకు ఎదిరిచూడవలసిన అవసరం లేదన్నారు

ఈ ప్రతినిధి వర్గానికి విశాలాంధ్ర మహాసభ అధ్యక్షులు ఎ కాశీశ్వర రావునాయకత్వం వహించారు అఖిల భారత భాషా అల్పసంఖ్యాకులకమిటీ కార్యదర్శి వామనమూర్తిగూడా ఈ ప్రతినిధి వర్గంలోకలరు

అఫ్గానిస్థాన్‌తో మైత్రి

పాకిస్థాన్ వాంఛిస్తున్నదని ఇస్కిందర్ మిర్జా

కరాచి, మే 11

పాకిస్థాన్ సరిహద్దు రాష్ట్రాన్ని గృహమంత్రి ఇస్కిందర్ మిర్జా పర్యటించినతర్వాత అఫ్గానిస్థాన్‌తో తాము తగవుపెట్టుకొనదలచడం లేదని అఫ్గానిస్థాన్‌తో తాము తగవుపెట్టుకొనదలడం లేదని అఫ్గానిస్థాన్ అభివృద్ధికాముకోరుకుంటున్నామని అన్నారు

అఫ్గాన్ సోదరులపై దాడిచేయాలని మేము ఎప్పుడూ కోరడంలేదు స్వయం రక్షణకై మేముకత్తిపట్టవలసి వచ్చిన అది దురదృష్టకరమని భావించగలరని అన్నారు వీరు

మిర్జా ఇలా తెలిపారు

అఫ్గానిస్థాన్ మరియు మనుష్యులు సంబంధాలు చెడటానికి కారణం మేము కాదు అఫ్గానిస్థాన్ ప్రభుత్వ పోకడలతో సుండాయి మా రాయబార కార్యాలయాలపై దాడిచేశారు అంతర్జాతీయ న్యాయసూత్రాలకు వ్యతిరేకంగా మాజాతీయపతాకాన్ని అగౌరవపరచారు అఫ్గాన్ ప్రభుత్వంచేసిన తప్పులు సవరించుకొనుటలేదు కావున మేము తగుచర్యతీసుకొనవలసివస్తున్నది అఫ్గాన్ ప్రభుత్వం సరిగా వ్యవహరించినచో అది పక్కనున్నదాన్ పేరుతో నటిస్తూ పాక్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలుగచేసుకొంటున్నదని భావించవలసి రాగలదు

(యు పి బి)

గోవా విముక్తి పోరాటం

భారతీయ ఎం. పి. లు సత్యాగ్రహం చేయాలని అభ్యర్థన

పూనా, మే 11

గోవా విముక్తి పోరాటంలో కనీసము కొంతమంది ఎం-పి- లయి నా పాల్గొనాలని ప్రజా సోషలిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గసభ్యుడు ఎన్- జి- గోరే నేడు కోరారు వీరు ఎం-పి లు గోవాస్వాతంత్ర్యం కలు ఉద్యమంలో పాల్గొనాలని అన్నారు ఈ సమస్య ప్రాధాన్యత దురింక హెచ్చగలదని అభిప్రాయపడుతున్నారు

ఈనెల మూడవ వారంలో కొంతమంది సత్యాగ్రహుల జట్టును తీసుకొని గోరే గోవా సరిహద్దులో పరేశించి నిర్ణయించారు ఇక్కడ నేడు సాయంత్రము ఒక బహిరంగసభలో మాట్లాడుతూ పై అభిప్రాయాన్ని వెల్లడించారు వీరు గోవా ఉద్యమంలో పాల్గొనే ముందుగా ఈ సమావేశము వీరి విజయాన్ని ఆకాంక్షిస్తూ విస్తరచబడినది

పోర్చుగీసులో మే 21వ తేదీన గోవా సమస్యపై జరుగబోవు అన్ని పార్టీల ఎం-పి- ల సమావేశాన్ని ప్రస్తావిస్తూ శ్రీ గోరే గోవా సమస్యపై మాతృభూమి పాలుభూతి కర్థులకు గోవన్లు కృతజ్ఞులుగా ఉన్నారని అన్నారు భారత ఎం-పి- లు ఇంకొక అడుగు ముందుకువేసి విముక్తి పోరాటములో పాల్గొనాలని కోరారు గోవా సమస్యకు పరిష్కారం లోకసభలో దొరకదని మాట్యుస్ ఉద్గాంలో దొరకవలసి ఉన్నదని అన్నారు

(యు-పి-బి)

నందికొండ ప్రాజెక్టు

కేంద్రంచే బోర్డు ఏర్పాటు

హైదరాబాదు, మే 11

నందికొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని గూర్చి ఆంధ్ర హైదరాబాదు ప్రభుత్వాలు వేరువేరుగా భారత ప్రభుత్వం మరియు ప్లానింగ్ కమిషన్ కు నివేదికల అందచేసినది ఈ సంవత్సరపు తుది భాగంలో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరుగగలదు

నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి భారత ప్రభుత్వం ఒక బోర్డును ఎర్పరచవలసి ఉన్నది దీనిలో తొమ్మిదుమంది సభ్యులుంటారు వీరిలో నాగార్జున సాగర్ సభ్యులుంటారు ఆంధ్ర ముగ్గురు ముగ్గురు హయ్యిద్రాబాదు ముగ్రులు, ఇంకొక ముగ్గురు భారత ప్రభుత్వంచే నియమింపబడిన వారు ఉంటారు

ఈ బోర్డు అధ్యక్షులు చీఫ్ అడ్మిన్ స్ట్రేటర్ గా వ్యవహరించవలసి ఉంటారు ఇతని భారత ప్రభుత్వంనియమిస్తుంది కేంద్ర ఈ బోర్డుకు ఒక ఇంజనీర్‌ను గూడా నియమిస్తుంది ఈ బోర్డు హయ్యిద్రాబాదు ఆంధ్ర ప్రభుత్వాలకు అతీతంగా అనగా స్వతంత్రంగా పని చేసే అధికారాలు కలిగిఉంటుంది

(ఎ-ఎన్-ఎస్)

శ్రీనగర్

వరద ప్రమాదం తగ్గుదల

శ్రీనగర్, మే 11

కాశ్మీర్ లోయకు వరదల ప్రమాదం తొలగింపబడినదని రాష్ట్రచీఫ్ ఇంజనీర్ గులామ్ మహమ్మద్ ఖాన్ నేడు తెలిపారు లోయ ఎగువ భాగంలో జీలం నదినీరు గడచిన అరుగంటలలోగా ఒక అడుగు తగ్గినదని వీరు యు పి బి ప్రతినిధికి సూచించారు

నిన్న రాత్రితో వర్షంతగ్గియడం అగి వాతావరణం చక్కబడినది

శ్రీనగర్ పఠాన్‌కోట్ శ్రీనగర్ ఢిల్లీ విమాన సర్వీసులు నేడు ప్రారంభమైనవి (యు పి బి)

రాజోలిబండ ప్రాజెక్టు

ఆంధ్ర హయ్యిద్రాబాదు ప్రభుత్వాల సంప్రతింపులు

హయ్యిద్రాబాద్, మే 11

రాజోలిబండవద్ద ఆనకట్టకట్టడం ద్వారా తుంగభద్ర నదీజలాలను ఉపయోగించుకొనే విషయమై ఆంధ్ర, హయ్యిదాబాద్ ప్రభుత్వాలు సంప్రతింపులు సాగిస్తున్నవి

హయ్యిద్రాబాద్ ప్రభుత్వం రాజోలిబండ ప్రాజెక్టును తుంగభద్రపైనిర్మిస్తున్నది కాని దానివలన ఆంధ్రలోని కొన్ని గ్రామాలు మునిగిపోగలవు దీనిపై ఆంధ్ర హయ్యిద్రాబాద్ ప్రభుత్వాలు ఒక అంగీకారానికివచ్చినవి

హయ్యిదాబాద్ ప్రభుత్వం కొన్ని లక్షల రూపాయలతో ఆంధ్రవైపు ఈ ప్రాజెక్టు నీరు వ్యాపించకుండా ఒక కట్టను కడుతుంది

ఇప్పటికు ఆంధ్ర ప్రభుత్వం ఈప్రాజెక్టు నుండి కొంతనీరును వినియోగించుకొనేందుకు హయ్యిదాబాద్ ప్రభుత్వముతో సంప్రతింపులు సాగిస్తున్నది ఆంధ్ర ప్రభుత్వానికి కొంతనీరు వచ్చుటకు హయ్యిదాబాద్ ప్రభుత్వం అంగీకరించిన ఈ నీరు ఎంత వచ్చలాంటేది ఇంకా తేల్చబడలేదు ఈ ప్రాజెక్టు క్రిందగల హయ్యిద్రాబాద్ గ్రామాల అవసరాలు ముందుగా గమనింపబడవలసి ఉన్నవి

ఇంటిలో అగ్గిపెట్టెల తయారీ

పిల్లలమేలా సందర్భంలో ప్రదర్శన

హైదరాబాద్, మే 11

ఇటీవల ఉప్పల్‌లో జరిగిన పిల్లల మేలా సందర్భంలో కేంద్ర ఆర్థిక మంత్రి చింతామణి దేశ్‌ముఖ్ శాస్త్రీయోత్సవం చేసిన ప్రదర్శనంలో ఇంటిలో అగ్గిపెట్టెల ఉత్పత్తినిగూర్చి పారిశ్రామిక సహకార సంస్థల ఫెడరేషన్ ఒక స్టాల్‌ను ఏర్పరచినది

వెదురు పుల్లలు మరియు పేస్టుబోర్డు పెట్టెల సహాయంతో ఇంటిలో అగ్గిపెట్టెలు విపులంగా తయారు చేయుగలవో ఈ స్టాల్ ద్వారా ప్రదర్శించబడినది

దేశ్‌ముఖ్ దంపతులు ఈ స్టాలును ప్రశంసించారు సహకారపద్ధతిపై ఒక ఉత్పత్తి యూనిట్‌ను ఈ గ్రామంలో ఏర్పరచవలెనని గ్రామస్థులు కోరినారు

అగ్గిపెట్టెలఫ్యాక్టరీకి అవసర ఎర్పాట్లు పూర్తి అయిన తర్వాతఉప్పల్‌లో ఒక యూనిట్‌ను అలాట్ చేయుటకు పారిశ్రామిక సహకారసంస్థల ఫెడరేషన్ అంగీకరించినది ఒక యూనిట్‌లో 20 మందికన్నా ఎక్కువ పనివారలకు పని దొరుకుతుంది (యు-పి-బి)

కాన్పూర్‌లో సమ్మెపరిస్థితి

కాన్పూర్, మే 11

కాన్పూర్‌లో 11 టెక్స్‌టైల్ మిల్లుల కార్మికులు సమ్మెకు పూనుకొంటే నేటికి పదవరోజు నేటితో ఉద్యమం మనికి హాజరయిన కార్మికుల సంఖ్యలో ఎట్టి అభివృద్ధి లేదు

ఈమిల్లులలో పనికి 25 శాతము కార్మికులు హాజరవుతున్నారు కొన్ని మిల్లులలో పనికివచ్చు కార్మికులను తెరిగితే మరికొన్నిచోటలో తగ్గుదల దని చెప్పబడుచున్నది పరిస్థితి ప్రమాదంగానే ఉన్నది (యు పి బి)

కులగ్రూపు తత్వాలు

నిర్మూలనకు దీక్ష బూనాలని ధేబరు ఆభ్యర్థన

బరంపురం మే 10

దేశపు ఆర్థిక సాంఘిక సమస్యల నన్నిటిని పరిష్కరించగల సమర్థవంతమైన సంస్థ కాంగ్రెస్ ఒక్కటే నని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఢేబర్ ఇక్కడ పకటించారు

ఎ ఐ సి సి సమావేశాన్ని ముగిస్తూ శ్రీ ఢేబర్ కులమత తత్వాలు గ్రూపు భావాల నిర్మూలనకు కామ కృషి చేయగలమని ప్రతిజ్ఞపూనవలసినది గా కాంగ్రెస్‌వాదుల కోరారు ఈ దుర్గుణములవండి సంస్థను కాపాడుము చేసి సమైక్యసంఘటిత భారత నిర్మాణానికి పూనుకొనవలసినదిగా అభ్యర్థించారు వీరు

ఆరోగ్యభావేశు ఆహ్వానిస్తూ ఈ రెండు రోజుల ఎ ఐ సి సి సమావేశంలో వీరు తమబుద్ధి ఉండటము ఎంతో అదృష్టకరమని వారి అభిప్రాయాలకు అవకాశం లభించిందని భావే గురుతరమైన భారాన్ని నిర్వహిస్తున్నారని వారికి తోడ్పడి వారి ఉద్యమాన్ని విజయవంతం చేయడము కాంగ్రెస్‌వాదులందరి విద్యుక్తధర్మమని పెచ్చరించారు ఢేబర్

పండిత్ పంత్‌గూడా మాట్లాడుతూ ఎ ఐ సి సి సమావేశానికి ఏర్పాట్లు చేసిన ఆహ్వానసమితిని ఒరిస్సా పదేశ్ కాంగ్రెసుకమిటీని అభినందించారు. కాంగ్రెసుసమావేశములు దేశపు వివిధ భాగాలలో ఎప్పుడూ జరుగుచుండవలెనని అప్పుడే ప్రజలకు కాంగ్రెసుఅంటే ఎవిటో అదిచేసున్నవనిమిటో బాగా అర్థంకాగలదని అన్నారు- బరంపురం ఇచ్చిన అతిథ్యానికి ప్రదర్శించిన శ్రమ శిక్షణకు పండిట్ ప్రశంసల అంక చేశారు (యు- పి- ఐ)

ఉన్నత సం॥ వైశాఖ బు॥ పంచమి
ప 11 43 పూర్వాహ్ణ 10 1
వ సా 6 38 మొ 8 21 కు

అందరు భక్తులుగండి

గీతలో భక్తుని లక్షణములను ఇట్లు వర్ణించిరి 'ద్వేషం కూడదు, మత్సరం లేక వైరం వుండకూడదు అందరితోనూ మైత్రితో మెలగవలెను కరుణ, దయ హృదయములో వుండవలెను'

సమాజమంతటా ఈ భక్తి లక్షణములు వ్యాపించవలెనని నాకోర్కె- అందరు భక్తులుకండి పెద్దలను ద్వేషించకుండుట, రాగా వారిపై ఆదరభావము, సమానులయెడల స్నేహభావము, పిన్నలయెడ కరుణ- ఈ గుణరాశి సమాజంలో ప్రకటితం కావలెను

భూదానయజ్ఞంద్వారా అట్టి వాతావరణం కలుగుతున్నది

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 4280
1955 మే 12
గురువారము

ఏ. ఐ. సి. సి.

మే 9,10 తేదీలలో సుమారు తొమ్మిదిన్నర ఘంటలు సమావేశాన్ని జరిపిన ఏ ఐ సి సి కొన్ని ప్రధానమైన తీర్మానాలను ఆమోదించినది సమావేశాన్ని ఆరంభిస్తూ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఢేబర్ తెలియజేసిన్లు యీ సమావేశములో అవడి మహాసభ తీర్మానాల సమీక్ష జరిగింది ఆచార్య వినోబా భావే ఏ ఐ సి సి సమావేశములో పాల్గొనుటవలన దానికి ప్రత్యేక ప్రాముఖ్యం కలిగింది శ్రీ ఢేబర్ అధ్యక్షులైననాటి నుండి నిర్మాణ కార్యక్రమానికి అధిక ప్రాముఖ్యం నిస్తున్నారు. ప్రతి క్రియాశీల సభ్యుడు యేదో ఒక విధమైన నిర్మాణ కార్యక్రమములో పాల్గొనుట అవసరమైయున్నను యింతకు పూర్వం దానికి లభించవలసినంతప్రాధాన్యం లభించలేదని చెప్పవలెను. కాంగ్రెస్ కార్యకర్తలలో సాధారణంగా నిర్మాణ కార్యక్రమాలపట్ల అభిరుచి సన్నగిల్లి పదవీ వ్యామోహం అధికమగుట కానవస్తున్నది అదియే విభేదాలకు దారితీస్తున్నది అందుచే తిరిగి నిర్మాణ కార్యక్రమానికి తగినప్రాముఖ్యం కల్పించుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి ఇట్టి కార్యక్రమాలలో పాల్గొనని కార్యకర్తలకు రానున్న యెన్నికలలో కాంగ్రెస్ టికెట్లు భించుటలో యిబ్బంది యేర్పడునని గ్రహించి కార్యకర్తలు ముందుకు వస్తున్నారు అట్లుగాక నిర్మాణ కార్యక్రమములో విశ్వాసముండి ప్రతి ఘటనపేక్షలేక ఉండులో పాల్గొనుట అవసరం ఆచార్య వినోబాభావే కార్యవర్గ సమావేశంలోను ఏ ఐ సి సి సమావేశంలోనుపాల్గొని కాంగ్రెస్ కార్యకర్తలు భూదానోద్యమంలో యేవిధంగా పని చేయగలరో తెలియజేసిరి ప్రభుత్వం తలపెడుతున్న వివిధ గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో కాంగ్రెస్ కార్యకర్తలు ఆత్యధికోత్సాహముతో పాల్గొని వాని విజయానికి తోడ్పడి కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రతిష్టను యినుమడింప జేయవలసి యున్నది

అవడి మహాసభలో ఆమోదింపబడిన సామ్యవాదసంఘ నిర్మాణ తీర్మానము ప్రజాదరణను బడసినది దాన్ని సంపూర్ణంగా ఆచరణలో పెట్టే బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై నున్నది

బాండుంగ్ మహాసభలో ఇండియా ప్రతినిధిగా పండిత నెహ్రూ గావించిన కృషి ప్రశంసాపాత్రమైనది ప్రపంచ శాంతిస్థాపనావశ్యకతలు అధికముచేసిన యీ మహాసభ కాంగ్రెస్ మహాసభవలెనే సాగిందని చెప్పుట యిక్కిలి సమంజసంగా వుంది శాంతి సాధనకై యెప్పటికప్పుడు కాంగ్రెస్ మహాసభలలో ఆమోదింపబడే తీర్మానాలనే బాండుంగ్ మహాసభ ఆమోదించినది ఈ మహాసభను విజయవంతము గావించుటలో చైనా ప్రధాని చౌ ఎన్ లై అవలంబించిన విధానం పశ్చిమ రాజ్యాలకు విస్మయాన్ని కలిగించునదిగావుండెను ఈమహాసభలో పాల్గొన్న రాజ్యాలు ఒండొరులను అర్థం చేసుకొనుటకు చక్కని అవకాశంకల్గింది.

ఆంధ్ర యెన్నికలను దృష్టిలో నుంచుకొని అవడి మహాసభలో సామ్యవాదసంఘ నిర్మాణ తీర్మానం ఆమోదింపబడిందనే విమర్శలు బయల్దేరినవి కాని ఒక్కొటొక్కటిగా కాంగ్రెసు ప్రభుత్వాలు అవలంబిస్తున్నవిధానాలు ఆ తీర్మానాన్ని దృష్టిలో నుంచుకొని పురోగమిస్తున్నవి. ఇంపీరియల్ బ్యాంకును జాతీయంచేయుట, రాజ్యాంగంలో సవరణ ప్రవేశపెట్టుట, హిందూకోడ్ బిల్లు ఇవన్నియు సదరు తీర్మానాన్ని అమలుపరచునవేనని చెప్పవలెను

భాషాప్రయుక్త రాష్ట్రాల స్థాపన సమస్యను శాంతియుతముగా పరిష్కరించవలెనని 1954 లో కాంగ్రెసు కల్యాణి మహాసభలో తీర్మానించి యుండెను దాని ప్రకారమే కాంగ్రెసువాదులు తమ అభిప్రాయాలను స్పష్టపుర్నిర్మాణ సంఘానికి నివేదించుచున్నారు కాని కొన్ని ప్రదేశాలలో ఘర్షణయేర్పడుట చింతించవలసిన విషయము కాంగ్రెస్ సంస్థను నిర్మలినం గావించుటకై చేయవలసిన ప్రయత్నాలను మరొక తీర్మానం విశదీకరిస్తున్నది

కాంగ్రెసు ఆంతరంగిక విభేదాలు తమ్ము కలవర పరుస్తున్నవని పండిత నెహ్రూ అన్నారు ప్రతి రాష్ట్రంలో యీ విభేదాలు నున్నట్టుగా కానవస్తున్నవి వీన్ని సత్వరమే తొలగించే కృషి ప్రారంభం కావలెను కేవలం తీర్మానాల వల్ల ప్రయోజనముండబోదు.

కాందిశీక పునరావాస సమస్య

బెంగాలుకు పరియితమై లేదని ప్రధాని నెహ్రూ

బరంపురం, మే 10

(ప్రధాని నెహ్రూ) శేడిక్కడ ఎ ఐ సి సి సమావేశంలో ప్రథమ పంచవర్ష ప్రణాళిక కృషిని సమీక్షిస్తూ తూర్పు బెంగాల్ కాందిశీకుల పునరావాస సమస్య కేవలం బెంగాల్‌కు సంబంధించినదేగాక దేశానికంతటికీ సంబంధించినదన్నారు శ్రీ నెహ్రూ యిటీవలే జాతీయ అభివృద్ధి కౌన్సిల్ ఈ కాందిశీకుల ప్రశ్నను పరిశీలించినదన్నారు

మైసూరు హైద్రాబాద్, మధ్య భారత్ రాష్ట్రాలలో కాందిశీకుల పునరావాసానికి తమ ప్రణాళికలు చేయబడుతున్నవి ఈ కాందిశీకులను 1000 కుటుంబాలుగల జట్టుగా పునరావాసం కల్పించాలని భావించబడుతున్నది ఒకే ప్రదేశంలో యింత మందికి పునరావాసం కల్పించడంవలన వారు కృత్రిమ వాతావరణంలో జీవించగలరని భావించబడుతున్నది

జాతీయ గీతం

నేడు ఎ ఐ సి సి సమావేశం ముగిసే సమయాన శ్రీ నెహ్రూ, ఢేబర్‌ల నాయకత్వంలో 10,000 ప్రజలు జాతీయ గీతం పాడారు

ప్రతినిధులు, సందర్శకులు నిన్న నెహ్రూ ప్రజలకు యిచ్చిన పలహారం పొందిన కొందరు కాంగ్రెసు వాదులకు విడిదిపట్టగ అందరూ "జనగణమన" పాడారు

ఎ ఐ సి సి లో వినోబా చర్చలు

(ప్రధాని నెహ్రూ) తాను ప్రతిపాదించిన తీర్మానంపై ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పెద్ద పాత్రకల అవశ్యకతనుగురించి నొక్కి చెబుతుండగా ఆచార్య వినోబాభావ చిన్నరాట్నముతో నూలువడుకుతూ వేదికపై కూర్చున్నారు నెహ్రూ ప్రసంగానికి, వినోబా చర్యకు గల కారణమ్యాన్ని కడుశ్రద్ధతో సభ్యులు గమనించారు

నెహ్రూ, వినోబా చర్చలు

(ప్రధాని నెహ్రూ) శేషసాయింత్రం రెండవపారిగా ఆచార్య వినోబాభావ ఆశ్రమానికి వెళ్ళి ఆయనతో ఒకగంట సేపు చర్చలు జరిపారు వీరిరువురూ ప్రభుత్వ భూమి సంస్కరణ చర్యల్ని భూదానోద్యమంతో అంకితం చేయు విధంగా ఉత్తమంగా సమీకృతం చేయబడాలో చర్చించారు ఈ సమావేశానంతరం నెహ్రూ గోవలార్‌కు వెళ్ళారు

పత్రికా విలేఖరులకు పాము దర్శనం

రెండురోజులూ కష్టపడి ఏ ఐ సి సి సమావేశ వార్తల్ని సేకరించినమావేశం ముగియడంతో విశ్రాంతిగోసగానికై తమ కార్యాలయ ఆశ్రమానికి వచ్చిన పత్రికా విలేఖరులు అందరూ కుడగదిలోనికివచ్చిన నాగు పాముకు ఎదురొక్కవలసివచ్చింది తమ నాగ అపాయము తప్పింపబడింది

నెహ్రూ తీర్మానానికి సవరణ

ద్వితీయ పంచవర్ష ప్రణాళికపై ఎ ఐ సి సి లో ప్రధాని నెహ్రూ ప్రతిపాదించిన తీర్మానంలో పేర్కొనబడిన "గ్రామ పరిశ్రమల"కు బదులు 'గృహ కుటీర పరిశ్రమలు అని చేర్చినట్లు సవరించబడింది

శ్రీకొండాలక్ష్మణ్ పర్యటన

హయిద్రాబాద్, మే 11

హయిద్రాబాదు రాష్ట్ర శేషక సంఘ సహకార సంఘ అధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ నిజామాబాద్- జిల్లాలో మూడురోజుల పర్యటనానంతరం హయిద్రాబాదుకు తిరిగి వచ్చారు శ్రీ లక్ష్మణ్ పిట్లం, కామారెడ్డి, బోధన్, నిజామాబాద్, ఆర్మూర్‌లలోని ప్రాథమిక సహకార సంఘాలను సందర్శించి కార్యకర్తల సమావేశాలలో ప్రసంగించారు ఆయనవెంట కడపటి తరగతి జిల్లా కార్యకర్తల సమావేశములో ప్రసంగించారు కొన్ని తాలూకాలలో తాలూకా కమిటీలను యేర్పాటుచేయడానికి అడ్‌హాక్ కమిటీని నియమించారు

పి టి ఐ. ఉద్యోగుల సంఘం

హయిద్రాబాదు, మే 11

పి- టి ఐ- హయిద్రాబాదులోని ఉద్యోగుల సంఘానికి అధ్యక్షులుగా శ్రీ జియర్ రహమన్ ఎన్నుకోబడినారు శ్రీ జి ఎస్- విశ్వనాథ్, ఎ ఆర్ రాజన్ ప్రధాన కార్యదర్శి కోశాధ్యక్షులుగా తిరిగి ఎన్నుకోబడినారు- సమావేశానికి శ్రీ ఆర్ ఎల్ ఎస్ మూర్తి అధ్యక్షత వహించారు

ఆఫ్రికా, ఇండియాల సామాన్యసమన్వయాలు

సమిష్టిగా పరిష్కరించుకోవాలని మైసూరు వైస్ ఛాన్సలర్

బెంగళూరు, మే 11

మైసూరు విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొ॥ వి ఎల్ డిసౌజా ఇండియాలోని ఆఫ్రికా విద్యార్థుల తృతీయ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆఫ్రికా, భారతదేశాల ప్రజలు సమీకృతమై యిరువురకు సామాన్యంగా ఉన్న సమస్యల్ని పరిష్కరించుకోవడానికి సమయంవచ్చిందన్నారు

ప్రపంచ జనాభాలో ఆసియా, ఆఫ్రికా ఖండాల ప్రజలు సగం ఉన్నారని, యి రువురవారు ప్రపంచ వ్యవహారాలలో వారు యితరులను అనుసరిస్తూనే వచ్చారని అన్నారు కాని యిప్పుడువారు తమ మంచి చెడ్డల్ని తామే నిర్ణయించుకొనగోరి ప్రపంచ వ్యవహారాల నిర్వహణ బాధ్యత తమ స్వీకరించారు

ఆఫ్రికా విద్యార్థులు భారతీయ విద్యార్థులతో కలసిపోవాలని పేరుగాంచిన ప్రొ॥ డిసౌజా అన్నారు

ప్రధాని నెహ్రూ సందేశం

ఈ సమావేశానికి ప్రధాని నెహ్రూ ఒక సందేశాన్ని పంపిస్తూ "ఆఫ్రికాలోని వివిధ ప్రాంతాలు సంక్షోభములో ఉన్నవన్నారు ఆదేశాలకు తమ సాయికులు, ప్రజల ఆశయాల్ని సాధించి స్వాతంత్ర్యోద్యమంలో అభివృద్ధి చెందగలరని ఆయన ఆశాభావాన్ని వెలిబుచ్చారు

ఇటీవల జరిగిన బాండుంగ్ మహాసభ ఈ రెండు గొప్ప ఖండాలలోని దేశాల్ని సమీకరించినదని, ఒకరికొకరు దగ్గరగా వచ్చేటట్లు చేసినదని నెహ్రూ పేర్కొన్నారు ఈ సహకారం కొనసాగి ఉభయులకూ ప్రయోజనాన్ని చేకూర్చగలదని ఆశిస్తున్నాను" అని శ్రీ నెహ్రూ అన్నారు. ఆఫ్రికా విద్యార్థులు తమదేశాలకు కానుగా సేవచేయ గలిగేటట్లు వారికి తోడ్పడడానికి ఇండియా సర్వదాసిద్ధమని ప్రధాని హామీ యిచ్చారు

మున్నూరు కాపు మహాసభ

అధ్యక్షులుగా శ్రీ బి రంగారావు ఎన్నిక

హయిద్రాబాద్, మే 11

జూన్ 4, 5 తేదీలలో భువనగిరిలో జరుగనున్న శ్రీఅఖిల హయిద్రాబాద్ మున్నూరు కాపుమహానభ చతుర్థసమావేశానికి అధ్యక్షత వహించడానికిగాను అధ్యక్షులు శ్రీ బి రంగారావుగారు ఎన్నికయినారు

ప్రస్తుత అధ్యక్షులు శ్రీ బొజ్జంపల్లి నరసింహులుగారిస్థానాన్ని శ్రీరంగారావు ఆక్రమిస్తారు

శ్రీ ఎన్ చెన్నయ్య అధ్యక్షతలో తీర్పుతిన ఆహ్వానసంఘ సమావేశం జరపడానికి అన్ని ఏర్పాట్లను చేస్తున్నది ఒక మహిళాసమావేశం అటలు, వినోద కార్యక్రమం ఉంటాయి

ఆహ్వానసంఘ సభ్యత్వ రుసుం ఒక రూపాయి హైద్రాబాద్ నగరంనుండి భువనగిరికి లారీపోకలకు రు 2, భోజన వసతులు ఉచితంగా ఆహ్వానసంఘం ఏర్పాటు చేస్తుంది ప్రతినిధి రుసుం రు 2 చిత్తుతీర్మానాలు కులస్థులందరు లోని బొజ్జంపల్లి సంపులు పేరగాని భువనగిరి ఆహ్వానసంఘం పేరగాని 31వ తేదీలోగా పంపించాలి మున్నూరు కాపు వర్గమంతా ఈ మహానభలో పాల్గొని దీన్ని జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం కోరుతున్నది

రాష్ట్రపతి హైద్రాబాదు పర్యటన

జూలైలో 3 వారాలపాటు

హయిద్రాబాదు, మే 11

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాదు జూలైనెలలో హయిద్రాబాదుకు వచ్చి మూడువారాల పాటు పర్యటిస్తారని తెలుస్తున్నది

ఆయన ఈ సందర్భంగా రాష్ట్రములోని వివిధ చారిత్రక స్థలాలను, బుద్ధభద్రా ప్రాజెక్టును చూస్తారు భద్రాచల రామున్ని దర్శనంకూడా చేసుకుంటారు

(యు. పి ఐ)

పంటచెరువుల నీటి పంపకం

ఇద్దరు ఉపమంత్రుల సమిష్టికృషి

హైద్రాబాద్, మే 11

రెవిన్యూ, అబ్కారీ, ధర్మాదాయ శాఖల ఉపమంత్రి శ్రీ సి హనుమంతరావుగారు, పి డబ్ల్యు డి కార్మిక శాఖల ఉపమంత్రి శ్రీ రాజలింగం గారితోకలిసి 1955 మే 1వ తేదీన వరంగల్ జిల్లా జనగామ తాలూకాలోనున్న పంగిడిచెరువు; కొత్తకుంటలను పర్యవేక్షించారు

పంగిడిచెరువుజనగామతాలూకాలో అల్వారావుపల్లి గ్రామంలోఉంద ఇది తాలూకాలోద్దదెరువు ఈ చెరువుక్రింద ప్రతిఏడూ 530 ఎకరాలకుపైగా భూమి సాగుఅవుతుంది అంతేకాక దగ్గరలో వున్న పెద్దీగామానికిచెందిన సుమారు 200 ఎకరాల భూమికికూడా ఈ చెరువుతుంది బోదెదాల్వాలద్వారా నీరపరా చేయబడుతున్న నీటిద్వారా పొలం అభివృద్ధిచేస్తున్నది ఈ రెండుగ్రామాల తాలూకా భూములధర్మ ఒకదిక్కున కుంటవుంది, దానిపేర కొత్తకుంట దీనిక్రింద 12 ఎకరాల ఆయకట్టుంది ఈ 12 ఎకరాలలో 6 ఎకరాలు అల్వారావుపల్లి దేశముఖ్‌కు చెందియుంది ఈ దేశముఖ్ పోలీసు పర్యవేక్షణపూర్వకంగా కుంటనీళ్ళుపొలాలపెట్టి పెద్దీగ్రామం వ్యవసాయదార్లకు డబ్బుతీసుకొని నీరు నిరపరా చేస్తుండేవాడు, పోలీసు పర్యవేక్షణవాక పెద్దీ వ్యవసాయదార్లు ఈ సమయం చెల్లించడానికి నిరాకరించి ఈ కుంటను పూడ్చివేయాలని అలాపూడ్చివేస్తే పంగిడిచెరువుకింది పేరుగా పెద్దీ పొలాలకు నీటినరపరా విధమైన అడ్డంకులు లేకుండా జరుగగలదని అర్థించారు

ఉపమంత్రిగారు పంగిడిచెరువు, కొత్తకుంటలను పర్యవేక్షిస్తున్నప్పుడు ఇరిగేషన్ శాఖకుచెందిన పి డబ్లు డి అసిస్టెంటు ఇంజనీరు, వరంగల్ డిప్యూటీ కలెక్టరు అక్కడహాజరైనారు, అల్వారావుపల్లి, పెద్దీగామాల నుంచి సుమారు 700 మంది పైచిలుకు గ్రామస్థులు అక్కడికి విచ్చేశారు దేశముఖ్‌కూడా అక్కడేఉన్నాడు ఉపమంత్రిగారు ఈ దేశముఖ్, అ వ్యవసాయదార్లు ఉభయులూ చేసుకున్న విన్నపాలను ఆలకించారు వారు అ గ్రామస్థులతో, నీటినరపరా రెవిన్యూ పటాలు వగైరాలను పరిశీలించారు

పర్యవేక్షణ పూర్తిఅయినతర్వాత ఉపమంత్రులిద్దరూ కల్లుగీతవృత్తివారల సంఘం వార్షికసమావేశాన్ని ప్రారంభించడానికై వరంగల్ వెళ్ళారు

నాలుగుఅగ్రరాజ్యాల సమావేశం

ఐసెన్‌హోవర్ సంసిద్ధత

వాషింగ్టన్, మే 11

శాంతికొరకు తాను యెక్కడనైనా ఎవరినైనా కలుసుకోవడానికి, దేనికైనా సిద్ధంగా ఉన్నానని ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ అన్నారు

'రిపబ్లికన్ మహిళాజాతీయ సమావేశములో ప్రసంగిస్తున్న ప్రెసిడెంటు మనపిల్లలకు, వారి తరువాతి వారికి ఉత్తమ ప్రపంచం కలిగించడానికై చిన్నచిన్న వ్యవహారాల మన్యత విలవడానికి మనం కోరము" అనిఅన్నారు

"ఏ సమావేశానికైనా అమెరికా ఒకేమరతు పెడుతుంది అదే ఆత్మగౌరవరక్షణ" అని ఐసెన్‌హోవర్ అన్నారు

నాలుగు అగ్రరాజ్యాల సమావేశాన్ని జరపడానికి, ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ అంగీకరించినట్లు ప్రకటించడం ఈ సమావేశం సాధ్యము, ఉపయుక్తమూ అని భావిస్తే నాలుగు అగ్రరాజ్యాల సమావేశాన్ని జరిపే అధికారాన్ని ప్రస్తుతం పారిస్‌లోనున్న విదేశాంగమంత్రి జాన్ ఫాస్టర్ డల్లస్‌కు ఐసెన్‌హోవర్ విడిచారు

డల్లస్ ప్రకటన

పేరిస్, మే 11 అమెరికాదేశాంగమంత్రి జాన్ ఫాస్టర్ డల్లస్ కమ్యూనిస్టుచైనా ఫార్మోజా ద్వీపాన్ని కబళించడానికి తొలిప్రయత్నంగా పూనుకుంటేతప్పక్కనోయి, జాబ్సాన్ద్వీపాల రక్షణకు అమెరికా పూనుకొనదని ప్రకటించారు

అట్లాంటిక్ కౌన్సిల్ రహస్యసమావేశములో ప్రసంగిస్తున్న డల్లస్ పసిఫిక్ పొంతరక్షణకు ఫార్మోజా అత్యవసరమని అన్నట్లు తెలుస్తున్నది అందువలనే అమెరికా ఫార్మోజాను కమ్యూనిస్టుల చేతిలోపడకుండా రక్షించడానికి నిశ్చయించిన తన్నారు

రచయితలకు విజ్ఞప్తి

హయిద్రాబాద్, మే 11

సాధనసమితి ఇటీవల ప్రకటించిన నవలా రచన పోటీసంబంధంగా ప్రధాన కార్యదర్శి శ్రీరామచక్రవర్తి వేణుగోపాల రావు, అఖిలాంధ్ర రచయితలకు ఉద్దేశించి విజ్ఞప్తి చేస్తున్నారు

'1939లో హయిద్రాబాదు రాష్ట్రములో పెక్కుమంది విద్వాంసుల సహృద్భావంతో యువ రచయితలను ప్రోత్సహించు ఉద్దేశంతో స్థాపించబడిన సాధనసమితి ఇప్పటికి 20 సంవత్సరాలు ప్రకటించినది అంతేగాక వివిధ సాంఘిక, కళాసాహిత్యపోటీలు జరిపినది ఇప్పటికు నవలారచన పోటీ నిర్వహించవలసిపెట్టినది సాహిత్యసేవ చేయువారెవరైనను మా పత్రికలకు పంపి ప్రధానంగా పెట్టుకొని మేమిచ్చే రు. 116 బహుమతిని గొప్పగా భావించి మీఅత్యుత్తమమైన కళాఖండాలను పోటీకి పంపి మాతో సహకరించ ప్రార్థన కేవలం రచయితల సహృద్భావంతో, ఆశ్చర్యపరందాలతో, సాహిత్యాభిమానుల విశాలముతో నమితి పుస్తకాల అమ్మకం మీద వచ్చేడబ్బుతో అనాదిగా విజ్ఞాన సహాయంతేకంటా సాధనసమితి చేస్తున్న సాహిత్యసేవకు మీఅందరి సంపూర్ణ సహకారము ఆశిస్తున్నాము'

మరో డి. డి. టి. ఫ్యాక్టరీ

తిరుకొచ్చిన రాష్ట్రంలో స్థాపనకు కేంద్రం సంకల్పం

న్యూఢిల్లీ, మే 11

పశ్చిమరాష్ట్ర నిర్వహణ కిందనున్నదే డి డి ఫ్యాక్టరీ తిరుకొచ్చిన్ రాష్ట్రంలోని అల్వాయిలో యేర్పాటు కాగలదని దీనిలో ఏటా 1400 టన్నుల డి డి- టి ఉత్పత్తి అవుతుందనీ దాని విలువ 75 లక్షల రూపాయలకు తీసియవస్తున్నది

ప్రస్తుతం ఢిల్లీసమీపగల డి డి టి ఫ్యాక్టరీ ఉత్పత్తిని యు- ఎన్- అనుబంధసంస్థ సాంకేతిక సహాయముతో ఇనుమడింప చేయడానికి ప్రభుత్వము తలపెడుతున్నది- ఈ ఫ్యాక్టరీలో ఎడానికి 700 టన్నుల డి డి- టి, ఉత్పత్తి ఈ సంవత్సరాంతానికి పెరిగి పదహారు- ఇది విస్తరించబడితే విదానికి 1400 టన్నుల డి డి టి ఉత్పత్తి అవుతుంది-

ఢిల్లీసమీప ఫ్యాక్టరీ విస్తారము వల్ల దాదాపు 3 వేల టన్నుల డి- డి టి మనదేశములో ఉత్పత్తి అవుతుంది-

యు॥ పి॥ ఐ

పిల్లలకు ఆపరేషన్లు

హైదరాబాదు, మే 11

తెలంగాణలో ఆపరేషన్లు 68 సంవత్సరాలలో 12వేల పిల్లలకు దేశము ఐదినవని తేలిక్కడ పకటించబడింది

పుట్టుకతో కొంతగా అవయవవైకల్యాలుగల పిల్లలలో కి ఈ ఆపరేషన్లు ఎక్కువగా చేయబడినవి

ఇదిగాక విశ్రాంతి తెలంగాణలకూడ ఆపరేషన్లు చేయబడినవి అందు పిల్లలకు ఒకవెయ్యికంటే రెండువేలు లక్షదాలు అధికంగా అంటే స్త్రీ పిల్లలు నిజమైన ట్విన్సింగ్ శిశువులు ఎక్కడా లేరని ప్రకటించారు

డా॥ హిల్డాటాలా ప్రొ॥ కాల్మాన్ మున్నగువారు ఈఆపరేషన్ల గురించి ప్రత్యేక శ్రద్ధవహించారు

ఖర్చులోనే చికిత్స చేయవలసిన అవసరాన్ని ప్రొఫెసర్లు నొక్కివెప్పారు-బిడ్డకు ఒకటి, రెండు సంవత్సరాల వయస్సున్నప్పుడే తొలి ఆపరేషన్ చేయవచ్చును అవసరమైతే మరో రెండేళ్ళకు మరో ఆపరేషన్ చేయవచ్చును

పంచాయత్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు

హయిద్రాబాద్, మే 11

నాగర్‌కర్నూలు తాలూకాలో మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ 54 సీట్లకు 28సీట్లు పోటీలేకుండా గెల్చింది తెలంగల్లో మరో మూడు సీట్లు కూడా లభించాయి గోపాలపేట, తాండూరుల్లో 13 సీటుకు కాంగ్రెస్, స్వతంత్రులమధ్య పోటీఉంది కామారెడ్డి ఇబ్రహీంపటం, గంభీరావుపేటలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెల్చారు-

(ఎ ఎన్ ఎస్)

కుటుంబ పథకం

న్యూఢిల్లీ, మే 11

కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖ ఢిల్లీ, న్యూఢిల్లీలలో 20కుటుంబ పథకకేంద్రాలను స్థాపించినది

లేఖావళి

కార్వే విశ్వవిద్యాలయ పట్టభద్రులు

ఆర్యా,

ఎన్ ఎన్ డి టి మహిళా విశ్వవిద్యాలయం(కాంపే)నుండి పట్టభద్రులైన హయిద్రాబాదు మహిళలుకొన్ని యేళ్ళ విశ్వవిద్యాలయ పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులందు ప్రవేశింపుటకు అనుమతిని కోరినారు

ఎన్ ఎన్ డి టి విశ్వవిద్యాలయము బొంబాయి రాష్ట్రము కందు శ్రీమతి 'నాథబాయి దామోదర్ థాకర్సీగారిచేత క్రీ శ 1916 సంవత్సరాలలో కార్వే యూనివర్సిటీ యనుపేరుతో స్థాపించబడి భారతదేశములందు స్త్రీల అవసరములకు గుర్తించి ఆ యవసరములను పూర్తి చేయుటకు శ్లాఘనీయమైన కృషి చేయుచున్న విశిష్టసంస్థ అంతేగాక, జాతి మతభేదములకు తావు లేకుండా యీ విశ్వవిద్యాలయము తమ సమూహ గత నలువది సంవత్సరముల నుండి ఉత్తీర్ణులయిన పట్టభద్రులు సంఖ్య 2500లకు మించి యున్నది 1939 నందు బొంబాయి రాష్ట్రమువారు ఈ విశ్వవిద్యాలయము వారి పట్టభద్రులకు పట్టభద్రులైన హయిద్రాబాదు మహిళలకు స్థాపించిన యున్నది 1949నందు బొంబాయి అష్ట సంవత్సరాలు 2వ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన సందర్భమున ఈ విశ్వవిద్యాలయము పట్టబద్ధమైన అంగీకారమును అతనినది

భారతదేశము నందు మహారాష్ట్ర ఈ విశ్వవిద్యాలయమువారి పరీక్షలు అన్ని భాషలందు జరుగుచున్నవి అన్ని కోర్సులందు ఇంగ్లీషు తప్పనిసరిఅయిన భాష స్వకీయముగా స్థాపించబడిన ఎన్నియో విద్యాలయములు ఈ విశ్వవిద్యాలయమునకు అనుబంధపరచబడినవి. అంతేగాక విశ్వవిద్యాలయము వారు స్వయముగా నడుపుచున్న ఉన్నత పాఠశాలలు, కళాశాలలు ఎన్నియో గలవు

దీని ప్రాముఖ్యతను మనమందరికి తెలియనే దీనుండి అర్థ[redacted] భద్రులు 1952 సం॥ [redacted] విశ్వవిద్యాలయ అధికారులకు, పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులందు ప్రవేశమునకై అనుమతిని కోరియుండిరి కాని మహిళా విశ్వవిద్యాలయ కాలేజీ కోర్సుల కాలపరిమితి 3 సంవత్సరములు మాత్రమేనని యు, ఉస్మానియా విశ్వవిద్యాలయ కాలేజీకోర్సుల కాలపరిమితి 4 సంవత్సరములను నెపమున వీరి మనవి తిరస్కరించబడినది కాని ఇప్పుడు ఉస్మానియా విశ్వవిద్యాలయాధికారులు కూడ ప్రవేశపెట్టిన అప్పటికి 1939 నందు బొంబాయి రాష్ట్రమువారు ఈ విశ్వవిద్యాలయము వారి పట్టభద్రులకు అంగీకరించి కాపుడ వీరి విజ్ఞప్తి పునర్విమర్శనార్హమైయున్నది ఈ సందర్భమున సుమారు 25 సంవత్సరములక్రింద జరిగిన మరియొక సంఘటన జ్ఞప్తికి వచ్చుచున్నది అకాలమున ఉర్దూకాక అన్యభాషలు మాతృభాషగల స్త్రీలవిద్యార్థినీ సౌకర్యములు లేకుండెను అప్పుడు నారాయణగూడెమునందుగల కాశీకల ఉన్నత పాఠశాల కార్యదర్శిగా పని చేయుచుండిన డా॥ రామకృష్ణారావుగారు విద్యార్థులు తమ మాతృభాషలో పరీక్షా పత్రములకు జవాబులు వ్రాయుటకు అనుమతికొరకై ఉస్మానియా విశ్వవిద్యాలయాధికారులకు అర్జీపెట్టి అప్పుడు అవి పట్టించక అడలేదు ఎట్టి విపత్తుకు లేకుండ అందరి కలలపై ఉర్దు రుద్దబడినది అప్పుడు పాఠశాలాధికారులు కార్వే విశ్వవిద్యాలయము (ఎన్ ఎన్ డి టి) వారిని శరణుకొల్చిరి అప్పుడు విశ్వవిద్యాలయరిజిస్ట్రార్, శ్రీమతి విరావతిబ



ఏజంట్లు - మోహన్ లైటు ఏజన్సీ
రవిశంకర్ నగర్, సాగర్ (M P)

పెండ్లిండ్ల కొరకు
ప్రత్యేకించి నూతన చీరెలు
బెనారస్, బెంగుళూరు, కంచి, కోయంబత్తూరు, నాగ్‌పూర్, పోచంపూర్, బొంబాయి ప్రింటు, బ్లౌస్ పీసెస్, మరియు ఇతర వస్త్రములు
యస్. నరసింలు. క్లాత్ మర్చంటు.
సుల్తాన్‌బజార్ (కోఠివద్ద) హయిద్రాబాదు
AA

నేటిరాత్రి నేటిరాత్రి
వినోద్ ఫిలిమ్స్ వారి
'రాజకన్య'
రాయల్ మినర్వా కృష్ణ
హయిదరాబాదు. సికింద్రాబాదు హయిదరాబాదు
Screen రాజశ్రీ రిలీజ్.

8వ సంయుక్త వారము
...సారథి చిత్రం...
రోజులు మారాయి
(తెలుగు)
తారలు - నాగేశ్వర్రావు, సి యస్. ఆర్, రేలంగి, జానకి, హేమలత, అమ్మాజి
రాజేశ్వర్ సికింద్రాబాద్. రాజరాజేశ్వరి వరంగల్.
నేడు 2 ఆటలు - 6.15, 9-30 గం॥
[Cima] ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

బూదిహాళ్ గ్రామంలో అగ్నిప్రమాదం

25 వేలరూపాయల నష్టం

కొత్తపల్లి, మే 10

గత ఆదివారంనాడు ఇక్కడికి 7 మైళ్ళ దూరానగల బూదిహాళ్ గ్రామములో అగ్నిప్రమాదం సంభవించి 8 భవనములు, 16 గుడిశెలు, ఒక పెద్దు శాలిపోయాయి. దాదాపు నూరు మంది నిరాశ్రయులయ్యారు. ఈబూదిహాళ్ గ్రామాన్ని ప్రభుత్వ సహాయంగాని, మరెవ్వరినహాయంగాని లేకుండా ఆ గ్రామస్థులే రెండేళ్ళక్రితమే నిర్మించుకొన్నారు. ఇందులో ఈప్రమాదం వలన నష్టపడిన వారంతా రైతులు, అందులోనూ హరిజనులు.

ఈ అగ్నిప్రమాదంలో వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, 145 అస్తాల ఆహారధాన్యాలు, గృహనిర్మాణ వస్తువులు, వస్త్రాలు, దుస్తులు (కొన్నిసేరు) అంతా బూడిదయింది. ఇంట్లో స్త్రీలు వంటలు వండుకుంటున్న సమయంలో రేగిన మంటగాలి వలన ఈఅగ్నిప్రమాదము సంభవించిందని.

ఈ వార్త తెలియగానే కాంగ్రెస్ కార్యకర్తలు వెళ్ళి సంటలార్పడంలో గ్రామస్తులకు తోడ్పడినారు. నష్టం 25 వేలని అంచనా. జిల్లా అధ్యక్షుడు శంకరగౌడ అలవంది నష్టపోయిన వారి కొక్కొక్కరికి 5 రూపాయలు చొప్పున సహాయం చేశారు. పశుగ్రాసం కూడా సమకూర్చారు. ఇతర విధాల సహాయపడ్డారు. (ఎ ఎన్ ఎస్)

ప్రతివ్యక్తిఒకనమన్య

బరంపురం, మే 10

భారతదేశానికి నేను ఒక మనుష్యుడు, 31 కోట్ల మనుష్యులు ఉన్నారని స్వతంత్ర భారతంలో ప్రతిఒక్కరూ ఒకమనుష్యుడేనని ప్రధాని నెహ్రూ అన్నారు.

ఎ-ఐ-సి-సి- సమావేశంలో మాట్లాడుతూ ప్రతివ్యక్తికి తగుఆహారం వస్త్రము, వసతి ఉన్ననాడే మనదేశంస్వతంత్ర మయినదిగా భావించుటకు వీలు కలదని కొద్దిమందివద్ద అస్తి, ఉన్నంత మాత్రాన ఆ దేశం సంపదలతో తులతూగుతున్నట్లు భావించబడదని దేశీయులంతా అభివృద్ధిచెంది ఎలాంటి లేక ఉన్నప్పుడే వాస్తవంగా అభివృద్ధి పొందినట్టని వీరు అన్నారు. (యు-సి-ఐ)

సర్వోదయము సోషలిజం

నెహ్రూ వివరణ

బరంపురం, మే 10

సర్వోదయమూనకే బదులు స్వేచ్ఛ సోషలిజంఅను పదమును కాంగ్రెసు ఎజండాకు స్వీకరింపవలసివచ్చినదో ప్రధాని నెహ్రూ నేడు వివరించారు.

నేటి ఉదయం ఎ ఐ సి సి ముందుగల ద్వితీయ పంచవర్ష ప్రణాళిక తీర్మానాన్ని ప్రవేశపెడుతూ సర్వోదయము నే పదం సోషలిజంఅనుదానికన్నా ఇంకా ఉత్తమమయినదయినను దీనికి చారి కకదిలువ ఎమీలేదని అన్నారు.

మనము సర్వోదయ అను పదమును అప్పుడే ఉపయోగించుటకు అర్హులమని నేను తలచుట లేదుఅని నెహ్రూ అన్నారు. ఇట్టిస్థితిలో ఆపదను ఉపయోగించడం తిన్నగా వాడటమే అవుతుంది. విశాఖపట్టణం ఈ పదం వాడవలదుకోవగించారు. అప్పుడే దీనిని ఉపయోగించుటకు మనకు అర్హత రాలేదు. అట్టినమయం వుండు రాగలదు. ఆచార్య వినోబాభావే నెహ్రూచేసిన ఈ వివరణను వేడుకపైకుండిచిత్తాన్నారు. (యు-సి-ఐ)

ఆరు ఆవశ్యకతలు

బరంపురం, మే 10

ప్రధాని నెహ్రూ భారతదేశమునకు అత్యంత ఆవశ్యకములైన ఆరుఅంశాలు పేరిటో పేర్కొన్నారు.

అందులో ముఖ్యమయినవి విద్య, ఆరోగ్యం, ఉత్పత్తిని హెచ్చించు పని. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ఈ అవసరాలను తీర్చగలదని నెహ్రూ అన్నారు. (యు-సి-ఐ)

బ్రిటిష్‌జట్టు పర్వతావరోహణ

ఖాట్మండ్, మే 11

5 గురు సభ్యులుగల బ్రిటిష్ పర్వతారోహకులజట్టు ఏప్రిల్ 18 వతేదీన రెండు శిఖరాలను అధిగమించినట్లు యిక్కడకుచేరిన సమాచారం తెలియజేస్తున్నది. ఈ జట్టుకు నాయకుడు డాటీ. ఇతడు ఎప్రిల్ 18 వ తేదీన 20,500 అడుగుల ఎత్తుగల పర్వతపై శిఖరాన్ని అధిరోహించారు. అదేరోజున గ్రేగరీ జరియా కర్దపీ 19,500 అడుగులఎత్తుగల ఒక పేరులేని శిఖరాన్ని అధిరోహించారు.

మద్రాసు-తిరుకొచ్చిన్ ప్రభుత్వాల ఒప్పందం

నదీ జలాల వినియోగంపై

మద్రాస్, మే 11

పడమటి కనుమల్లోపుట్టి అరేబియా సముద్రంలోకి పారే నదులను ప్రజోపయోగాలకు వినియోగించుకోడమువల్ల మద్రాసు, తిరుకొచ్చిన్ ప్రభుత్వాలు ఒక ఒప్పందం జరుపుకోవచ్చునని తెలుస్తున్నది.

మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ వి సుబ్రహ్మణ్యం ఇటీవల ఢిల్లీ వెళ్ళినప్పుడు యీ విషయమై తిరుకొచ్చిన్ ముఖ్యమంత్రితో చర్చించారని తిరిగి యీ చర్చలు ఉభయప్రభుత్వ ప్రతినిధులమధ్య జూన్‌లో కొనసాగగలవు. (యు పి ఐ)

ఇండోచైనాచర్చలు

ఫ్రెంచి ప్రధాని బసలో ప్రారంభం

పారిస్, మే 11

ఇండోచైనాసమస్యపై ఫ్రెంచి పాక్షికసమావేశాలు (అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్) కక్షాయంత్రం 5 ఎం జి 2150 లకు ఫ్రెంచిప్రధానిఎడ్గార్ ఫారే బసలో ప్రారంభమయ్యాయి. ఫ్రాన్స్ విదేశప్రధాని, ఫారేతోపాటు ఆంటొనీ ఈడెన్, అసోసియేట్ రాజ్యాల సంబంధాలశాఖ కార్యదర్శి హెన్రీ లాఫాలెస్టులు ఈ చర్చల్లో పాల్గొంటున్నారు. బ్రిటిష్ తరఫున విదేశాంతశాఖ స్టేట్ అండర్ సెక్రటరీ హారల్డ్ కాలియా, అమెరికాతరఫున స్టేట్ సెక్రటరీ జాన్ ఫాస్టర్ డల్లెస్‌లు పాల్గొంటున్నారు. ఈ మూడు పక్షాలకు చెందిన ముగ్గురు నిపుణులు సలహాదారులుగా పనిచేస్తున్నారు.

చిలకనరస్సులో నెహ్రూ విహారం

ఎం.బి.సి.సి. సమావేశానంతరం విశ్రాంతి

బరంపురర, మే 11

మూడురోజులపాటు ఎ ఐ సి సి సమావేశ సందర్భంలో కష్టపడుతూ పనితో అలసిపోయిన ప్రధాని నెహ్రూ చిలకనరస్సువద్ద విశ్రాంతి పొందారు. ఇక్కడికు 40మైళ్ళ దూరములో నున్న చిలకనరస్సువద్దకు ప్రధానిగారు రెండు కొన్ని గంటలు ప్రత్యేక బోటులో ఆ సరస్సునందు విహరించారు. రేపాయన భువనేశ్వరం నుండి విమానంలో ఢిల్లీ వెళతారు. (యు పి ఐ)

ఆంధ్రలో ఘోరమైన అగ్నిప్రమాదం

1000మంది నిరాశ్రయులైనవైనం

ఏలూరు, మే 11

ఇక్కడకు 16మైళ్ళ దూరములో గల అగాడలంక గ్రామములో తీవ్రమైన అగ్నిప్రమాదం సంభవించగా అనేక వేలమంది ముఖ్యంగా పల్లెవారు నిరాశ్రయులయినారు. మూడు వేలక్షలవరకు ఆస్తినష్టమయినది.

తద్యాన్నాము సంభవించిన ఈ అగ్నిప్రమాదం త్వరలో వ్యాపించి ఒకయిరవై యిల్లును, నం బాయి బోర్డు ప్రాథమిక పాఠశాలను ధ్వంసంచేసింది. మరి 160 గుడిశెలు 93 ధాన్యపుకొట్లు భస్మీపటలమైనవి. (యు పి ఐ)

అధికోత్పత్తికి భూమిగరిష్ట వినియోగం

అభివృద్ధి కమీషనర్ల సమావేశంచే ఉపసంఘ సిఫార్సుల ఆమోదం

సిమ్లా, మే 11

శాస్త్రీయవృద్ధి కమీషనర్ల చతుర్థ సమావేశము నిన్న తనముందు ఉపసంఘాల సిఫార్సులన్ని ఆమోదించినది. ప్లానింగుకమీషన్ ఉపాధ్యక్షుడు శ్రీ టి టి కృష్ణమాచారి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

వ్యవసాయం, పశుపోషణ, ఇరిగేషన్, రవాణా, గ్రామీణ గృహనిర్మాణ ఆరోగ్య ఉపసంఘం అధికోత్పత్తికి గాను భూమిని గరిష్ట విని యోగానికి పెట్టాలని సిఫార్సుచేసింది.

ప్రస్తుతానికి అధికోత్పత్తిపై ఎక్కువ ప్రాధాన్యం చూపబడాలని, అదే సమయములో రక్షక ఆహారాలను పెంచాలని, సాధ్యమయిన చోట్ల మిశ్రమ సేద్యం జరగాలని అన్నారు.

భూమికమతాలను సరిహద్దుతో పరచడంపై గ్రామాన్ని శ్లాకలుగా వర్గీకరించాలని ఉపసంఘం సిఫార్సుచేసింది.

రాష్ట్రప్రభుత్వాలన్నీ కుటుంబ కమతాల సంఘటితత్వానికి పూనుకొని దానికి అనుగుణంగా తగు శాసనము చేయాలి. యీ విధంగా చేయడం వలన భారతదేశం మరింత పురోగమించి, సహకార వ్యవసాయం వైపు ఒక అడుగుముందుకు వేయడం కాగలదు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో గ్రామీణగృహనిర్మాణ సౌకర్యాలను హెచ్చించాలని ఉపసంఘం సిఫార్సు చేసింది.

ఈ సమావేశం సాంఘికవిద్య ఉపసంఘ సిఫార్సుల్ని కూడ ఆమోదించినది. ఈఉపసంఘం స్త్రీలు, పిల్లలసంక్షేమంపై కొన్ని సూచనలు చేసింది. ప్రజారణ, పౌరసంబంధాల ఉపసంఘ సిఫార్సులుకూడ ఆమోదింపబడినవి.

దేశైక్యతకు కాంగ్రెసే శరణ్యం

భాషారాష్ట్రవాదాలు కూడవని నెహ్రూ పునర్ఉద్ఘాటన

బరంపురం మే 10

భారత ప్రధాని నెహ్రూ తనగౌరవార్థం నేటి సాయంత్రం బరంపురము ప్రజలిచ్చిన పౌరసన్మానానికి సమాధానం చెబుతూ కాంగ్రెసు మాత్రమే దేశాన్ని ఐక్యీకృతంచేసి భారతదేశాన్ని ఎదుర్కొంటున్న సాంఘిక ఆర్థిక సమస్యల్ని పరిష్కరించగలదని అన్నారు.

గత 50 సంవత్సరాలలోను దేశ చరిత్ర కాంగ్రెసు చరిత్రేనని అన్నారు. భారత దేశం బ్రిటిషు కాడిలోనుండి బాగుపడినది కాంగ్రెసేనని, ముందున్న కఠిన సమస్యల్ని అదేపరిష్కరించగలదని శ్రీ నెహ్రూఅన్నారు.

శ్రీ నెహ్రూ రజతోత్సవంతో సన్మానపత్రం సమర్పించబడినది.

శ్రీ నెహ్రూ భారత దేశంలోని వివిధ ప్రాంతాలలో కొనసాగుతున్న భాషా విషయక విభేదాలను తన విశ్లేషణాన్ని వెలిబుచ్చారు. అట్టి విద్వేషాలు దేశ ఐక్యతకు భంగం కల్గించి వారిని బలహీన పరచుతు సరిహద్దుల పునర్విభజన సమస్యను పరిశీలిస్తున్న రాష్ట్రాల పునర్విభజన కమీషన్‌కు అన్ని బాధ్యతలూ విడిచిపెట్టగా ఈ విషయమై ఎట్టి ఆందోళన అయినా కాలు అక్కడుం, అనవసరం అవుతుందని నెహ్రూ అన్నారు. భాషాసమస్య ఈ విధంగా పరిష్కారం కాదని చెప్పి భాషా వాదుల్ని నెహ్రూ హెచ్చరించారు.

నెహ్రూకు సమర్పించిన అభినందన పత్రంలో ఆయన దేశానికి, ప్రపంచశాంతికి చేసిన సేవలు కొనియాడబడ్డాయి. (యు పి ఐ)

రేడియో

హైద్రాబాదు

411.0 మీటర్లు (730 కిలోసైకిళ్లు)
శుక్రవారం మే 13

ఉ॥ 6-50 *సుప్రభాత్ (భ), 6-55 కార్యక్రమ సమీక్ష 7-00 తెలుగు వార్తలు, 7.15 జి పార్థసారథి వీణపై 7-45 బన్వారీలాల్ భజన్ 8-00 ఆంగ్ల వార్తలు, 8-15 హిందీ వార్తలు, 8-30 బాపూరావ్ జోషి ఖయాల్ 9-00 వసంత సమాప్తి.

మ॥ 12-30 భక్తిగీతాలు (భ), 12-50 మధ్య వార్తలు, 1-00 మహిళాసమాజము స్త్రీలసామాన్యవ్యాధులు క్షయ క్రమంగము, కుటుంబనియంత్రణము అవిభక్త, విభక్త కుటుంబ విధానము గోష్ఠి నాకిష్టమైన నవలలో వేయి పడగలు ప్రసంగము కుటుంబ నిర్వహణ సూచనలు 1-45 నాదస్వరం (భ), 1-50 తెలుగు వార్తలు, 2-00 వసంత సమాప్తి.

సా॥ 5-30* దిలావర్ ఖాన్ కళ్లా 5.45 బన్వారీలాల్ భజన్ 6.00 మరాఠీలో కార్యక్రమము 6.30 విద్యార్థులకు (భ) 6.40 స్థానిక ప్రకటనలు, 6-45 గ్రామగీతము కీర్తావళి ఎమ్ చిత్తరంజన్ 7-10 తెలుగు వార్తలు, 7.15 గ్రామసీమ ప్రశ్న పేటిక వ్యవసాయ, పశు, ఆరోగ్యవిషయములపై శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-45 తెలుగు వార్తలు, 8.10 ముద్రాసవతి 9-00 అంగ్ల వార్తలు, 9-15 మరాఠీ వార్తలు, 9.30 పరల్ సంగీత్ (ఎ భ), 9.45 దిలావర్ ఖాన్ కళ్లా 10-00 బాపూరావ్ జోషి ఖయాల్ 10-30 ప్రసార సమాప్తి.

కాంగ్రెసు ఎంపిల శ్రమదానం

కోసిప్రాజెక్టు ప్రాంతంలో

న్యూఢిల్లీ మే 11

పార్లమెంటు కాంగ్రెసు సభ్యుల పట్టు శ్రీ ఎన్ కేశవ అయంగార్ నాయకత్వంలో నిన్న రాత్రి బయలుదేరి శ్రమదాన కృషిలో పాల్గొనడానికి కోసి ప్రాజక్టు ప్రాంతానికి వెళ్ళారు. ఈజట్టులోని యితరసభ్యులు శ్రీ కేకూరు సుబ్రహ్మణ్యం, పైడి లక్ష్మయ్య, ఎన్ ఎల్ ఘాసియా, బి ఎన్ మిశ్రా.

బరంపురంలోని ఎ ఐ సి సి సమావేశానంతరం కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అబిద్ అలీ, ప్లానింగ్ శాఖ ఉపమంత్రి శ్రీ ఎన్ ఎన్ మిశ్రా రాజ్యసభ సభ్యుడు శ్రీ కన్నయ్యలాల్ వైద్య ఈ ప్రాజక్టు ప్రాంతంలో ఈజట్టుతో కలిసి పని పారంభిస్తారు.

గోవా, పోర్చుగల్ పోలీసుల కలహం

సవంతవాడి, మే 11

పోర్చుగల్‌కు చెందిన పోలీసులు స్థానికంగా రిక్రూట్ చేయబడిన పోలీసులతో జుపూకా బార్ వద్ద తలబడినట్లు యిక్కడికి చేరినవార్త తెలుపుతున్నది. ఈ కొట్లాటకు కారణం తెలియరాలేదు.

ఇరు వర్గాలను జాతీయోద్యమ కార్యకలాపాలలో పాల్గొంటున్నారనే అనుమానంపై గోవా అధికారులు నిర్బంధించారని తెలుస్తున్నది.

మెరిసేవన్నీ బంగారం కానట్లే, పతిరంగు అద్దం నిజమైనదీ కాదు, మలోచనాల నెప్పుడు నమ్మకమైన చోట, కొనాలి.

(మునుపటి బోయిగూడ మరియు కాచిగూడా)
డాక్టర్ యస్ ఎం లుక్మాన్‌గారు
కంటివైద్యులు, మరియు
నులోచనాల నిపుణులు
సుల్తాన్‌బజార్ హైద్రాబాద్ద
ఫోన్ నెం ⟶ 5277.

- హెడ్ ఆఫీసు -
"జనతా ఆప్టిషన్స్"
నిజాంపాహిరోడ్.
హయిద్రాబాదు-(ద)

స్థాపితము 1920 సంవత్సరం
కుష్ఠు-బొల్లి
సమస్త చర్మవ్యాధులకు గ్యారంటీ చికిత్స
కేట్లాగు, సలహా ఉచితము,
రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు)
హెడ్ఆఫీసు గోపాలపురం,
తూ గో జిల్లా
(వయా) తణుకు
బ్రాంచి:3560, కింగ్స్‌వే, సికింద్రాబాద్

దిల్‌షాద్ టాకీస్‌లో
ప్రత్యేక ఉదయపు ఆటలు
శుక్ర, శని, ఆదివారములు 13, 14 & 15 తేదీలలో
ఉ॥ 11-30 గం॥
భరణీ వారి
"చక్రపాణి" [తెలుగు]
దర్శకత్వము - రామకృష్ణ
తా॥ భానుమతి, నాగేశ్వర్రావు, రమణారెడ్డి, సి యస్ ఆర్

రేపే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.
మూన్‌లైట్ మోవిస్ కానుక
'భూతె భట్‌కె'
తా॥ భగవాన్, బాబురావు, శ్యామసుందరి, లీలాగుప్త
చిత్ర సికింద్రాబాదు.
Trupix

6 వ సంయుక్త వారం.
అంజలి వారి అనార్కలి
తెలుగు

తారలు - అంజలి- కన్నాంబ- బాలసరస్వతి- నాగయ్య- నాగేశ్వరరావు- యస్. వి రంగారావు.
సాగర్ హైద్రాబాదు. ప్యారడైజ్ సికింద్రాబాదు పూర్ణా రిలీజ్ మార్కండేయ వరంగల్

వారపేర్ల వ్యాపారరాటు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంట్ (కర్దారు రేట్లు)

హయిద్రాబాద్ 11-5-1955

120 రేట్లు వల్లా ఇక్కడికి

పత్తి	180 0-0 200-0-0
వెనక్కి	23-0-0 24-8 0
దొడ్డుబియ్యం	31-0-0 35-0-0
నెంబర్లు	33 8 0 36-0-0
సాంబర్లు కొత్తవి	40-0 0 42-0 0
సాంబర్లు	44-0-0 50-0-0
జూకలు	18-0-0 23 8 0
గోధుమియ్యం	28-0-0 20-0-0
కందులు పెద్దవి	23 8 0 25 8 0
కందులు చిన్నవి	21-12-0 22-0-0
మినుములు	33-0 0 34 8 0
లంకలు	19-8-0
పెసలు	20-12-0 21-2-0
ఉలవలు	15-0-0 16-0-0
వెల్లం	24 0 0 29-0-0
వెల్లకొన్నలు	17-0 0 20-8-0
మిరప కాయలు	80-0-0 120 0 0
ఉల్లిగడ్డ కొత్తది	5-0 0 8 0 0
చింతపండు	24-0-0 29 0-0
కుసుములు	24-11 0 26-12-0
వెల్లనువ్వులు	50 0-0 60-0-0
ఇలాతిపలుకచిన్నది (వ 18)	34-0-0
బోధనకర్కరి (నం॥ 18)	87 0-0
అనుదాలు	25-0-0 25-5-0
పెద్దకందిపప్పు	33-0-0
చిన్నకందిపప్పు	28-0-0 29-0-0
కనగపప్పు	26-0-0 26-8-0
పెసరపప్పు	36-0-0
మినుపపప్పు	54-0-0 55-0-0
లంకపిండి	26-8-0

16 రేట్ల మణుము

ఖనియాలు	7-0-0 7-12 0
మెంతులు	8-0-0 8-4-0
వోము	3-8-0 4-0-0

12 రేట్ల మణుము

అల్లం	8 0-0 8-8-0
మిర్చిగడ్డ	2 0 0 4 0-0
పల్కాసూని	9-12-0

40 రేట్ల మణుము

నెయ్యి	100-0-0 110 0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు నా అంచి నాకు గిట్టిన వరకు కులు వివరించుట, తెప్పించుకోవచ్చును

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, మే 11

ప్రారంభం	34 16
ముగింపు	34 06

హైద్రాబాద్‌లో ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ స్థాపన ప్రకాశాలు

కేంద్ర పరిశ్రమలమంత్రితో చర్చలుజరిపి వచ్చిన రాష్ట్ర వ్యవసాయమంత్రి వివరణ

హయిద్రాబాద్, మే 11

20 కోట్ల వ్యయంతో భారతప్రభుత్వం స్థాపించదలచిన ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీల్లో ఒకటి హయిద్రాబాదులో స్థాపించేటి అవకాశాలు అధికంగా కన్పిస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ మంత్రి డా॥ ఎం చెన్నారెడ్డిగారు తెలియబరిచారు డా॥ చెన్నారెడ్డిగారు ఇటీవల ఢిల్లీలో కేంద్రపరిశ్రమల మంత్రి శ్రీ దేశాయి తో ఈ విషయము చర్చించారు

హయిద్రాబాదులో ఎక్కడ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయవచ్చునో నిర్ణయిస్తూ స్థల నిర్దేశాలనై ఏర్పాటైన ఉపసంఘం తన నివేదికను మే 25 నాటికి కేంద్రానికి అందజేయగలదని ఆయనఅన్నారు

ఫెర్టిలైజర్లనిశ్చాలకానికి అవసరమైన బొగ్గు మండి పదార్థాలు పుష్కలంగా లభించే తెలంగాణ ప్రాంతపు కొత్తగూడెం, రామగుండం ప్రదేశాలను ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ నిర్మాణానికి గాను హయిద్రాబాదు ప్రభుత్వంనూచించింది కొన్ని నెలలక్రితం ఈ ప్రదేశాలను స్థలనిర్దేశానికి ఏర్పాటైన ఉపసంఘం సభ్యులు పరిశీలించారు

విజయవాడవద్ద ఒక ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీని ఎర్పాటుచేయాలని ఆంధ్ర ప్రభుత్వంకూడా కోరినట్లు తెలుస్తున్నది

తుంగభద్ర ప్రాజెక్టు భూముల సాగుబడి

తుంగభద్రప్రాజెక్టుకింద భూముల సాగుబడిమీద హయిద్రాబాదు ప్రభుత్వం సెంట్రల్ స్టోర్స్ సంస్థ సహాయాన్ని అభ్యర్థించినట్లు తెలుస్తున్నది

తుంగభద్రప్రాజెక్టుకింద అభివృద్ధి చెందితరువాత ఎంతో భూమి దొరకబడి ఉంది 32వ మైలువరకు కాలువ నీరు లభిస్తున్నది, పంటలోకెళ్లకూడా సిద్ధమయ్యాయి ఇటీవల ప్లానింగ్ కమీషన్ ఉపాధ్యక్షుడు వి జి కృష్ణమాచారి, నలహాదారు ఎస్ వి రామమూర్తిగార్లు తుంగభద్ర ఆయకట్టును సందర్శించి భూమి సాగుబడికై సత్వర చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు తదనుసారం హయిద్రాబాదుప్రభుత్వం బహుధా శాఖలతో కలిసి పని నిర్వహించేందుకు రాయచూర్ జిల్లా కలెక్టరును అభివృద్ధి డైరెక్టరుగా నియమించింది- కేంద్రట్రాక్టర్ సంస్థ నూకరించెండింగ్ ఇంజనీరు శ్రీ వెంకటసుబ్బయ్య యీనెల తుంగభద్రాప్రాజెక్టు కింద భూములనర్వేకై ఆ ప్రాంతానికి వెళ్ళారు- సి జి ఓ డిప్యూటీకైర్సన్ ఇప్పికార్ హుస్సేన్ కేంద్రాహార వ్యవసాయశాఖ జాయింటు కార్యదర్శి డెడ్‌గార్లు 14 వ తేదీ సాయంత్రం యీ సందర్భంగా ఇక్కడికి రానున్నారు

భూసారశిక్షణ కేంద్రం ఏర్పాటు

ఐక్యరాజ్యసమితి ఆహారవ్యవసాయ సంస్థ ఆస్ట్రేలియా మెల్బోర్నులో నిర్వహించిన ఆగ్నేయాశియాదేశాలకు సంబంధించిన భూసారశిక్షణకేంద్రం హయిద్రాబాదులో ఏర్పాటుచేయడానికి కలకత్తా ఇండియా హిమాయత్‌సాగర్‌లో ఏర్పాటైన యీ శిక్షణకేంద్రం జూలైతుండి పని ప్రారంభిస్తుంది ఇక్కడ 30 లేదా 33 దేశాల ప్రతినిధులకు మూడునెలల పాటు శిక్షణ జరగబడుతుంది హిమాయత్‌సాగర్ ఫారంలో ఒక రసాయనశాలశాఖ కొన్ని వందలరకాల పరిశీలనాల పరిశోధనలు సాగుతున్న కేంద్రం ఇటీవల ఎఫ్ వి ఓ అధికారి మిస్టర్ పేజ్ యీ కేంద్రాన్నిదర్శించారు ఈ ఎర్పాట్లనుకూర్చేటప్పుడానికి కేంద్రాహార వ్యవసాయశాఖ అండరు సెక్రటరీకూడా ఇక్కడికి రాబోతున్నారు కేంద్ర ప్రభుత్వము ఎఫ్ వి ఓ తో కాలియుతున్న ఒప్పందప్రకారం ఈ భూసారశిక్షణ కేంద్ర హయిద్రాబాదులో ఏర్పాటుపుతుంది

(యు.పి ఐ)

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక

శ్రీ వి టి కృష్ణమాచారి వివరణ

సిమ్లా, మే 11

అభివృద్ధిని కమీషనర్ల దక్షిణప్రదేశాలకి అధ్యక్షతవహించిన పానింగ్ కమీషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి జి కృష్ణమాచారి తన అధ్యక్షోపన్యాసంలో రానున్న పంచవర్ష ప్రణాళికలో పేర్కొనబడినవాటిలో కమ్యూనిటీ ప్రాజక్టులు, జాతీయవిస్తరణ సర్వీసు ప్లాన్ లు ముఖ్యమైనవని అన్నారు.

రెండవ పంచవర్ష ప్రణాళికలో పారిశ్రామీకరణం ఎక్కువగానంకల్పించబడినదని ఆయనన్నారు అట్టి కార్యక్రమాలిని బలపరచడానికి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి అవసరం అట్టి అభివృద్ధిపనులు సక్రమంగా అదులుజరుపబడడానికి జాతీయ విస్తరణ సర్వీసు ప్లాకులు, కమ్యూనిటీప్రాజెక్టులు అవసరం వీటివలన దేశంలో చాల వైవిధ్యకలిగింది "రెండేళ్ళక్రితం సంక్ష్మప్తికరంగాఉన్నట్లు భావించబడిన అభివృద్ధి ఐదేళ్ళక్రితంకూడ ఆ విధంగానే ఉండదు"అని ఆయనన్నారు

ఆయన జాతీయ విస్తరణ సర్వీసు ప్లాకుల మూలాశయాలను వివరించి రాష్ట్రప్రభుత్వాలు వీటిని దృష్టిలో ఉంచుకొనాలని అన్నారు పాంథిక మార్పుతీసుకొనిరావడానికి ప్రాజెక్టు అధికారులు కొన్ని పరీక్షలుపెట్టారు ప్రతికూలంకానికి అభివృద్ధి ప్రణాళిక ఉండాలి ప్రతికూలంబం ఒక సహకారసంఘంకావాలి

షాబాద్ సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు

మేనేజిమెంటుకు సమ్మెనోటీసు యివ్వ నిర్ణయం

హయిద్రాబాద్, మే 11

షాబాద్ సిమెంటు ఫ్యాక్టరీ కార్మిక సంఘ జనరల్ కౌన్సిల్ మే 1వ తేదీన మేనేజిమెంటుకు సమ్మె నోటీసును యివ్వడానికి నిర్ణయించినది

షాబాద్ సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు తమ యూనియన్ ద్వారా ప్రభుత్వానికి ఒక మెమోరాండంను సమర్పిస్తూ 1951-52 సంవత్సరానికి బోనస్ చెల్లిస్తూ 1952 51ల లోమే మేనేజిమెంటుకు అధిక లాభాలు వచ్చినందున మూడు మాసాల అదనపు బోనసు యివ్వాలనదం పనిముండి తొలగించిన 24 మంది కార్మికుల్ని తిరిగి పనిలో చేర్చుకొనడం తమ యూనియన్‌తో సంప్రదించడం అనేవి గలవు

యూనియన్ సమర్పించిన మెమోరాండంపై ప్రభుత్వం తగుచర్యలకొంటున్నదని కార్మిక కమీషనర్ యూనియన్‌కు తెలిపినట్లు తెలుస్తున్నది మేనేజిమెంటు స్టేఆర్డరు పిటీషన్‌ను బొంబాయిలో కార్మికఅపీలేట్ ట్రిబ్యునల్ త్రోసివేసినప్పుడు 1951-52 సంవత్సరానికి కార్మికులకు ఒకమాసం అదనపు బోనసు యివ్వాలని కంపెనీ మేనేజిమెంటుకు నలహా యిచ్చినట్లు లేబర్ కమీషనర్ యూనియన్‌కు తెలిపారు

షాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీకార్మిక సంఘఅధ్యక్షుడు శ్రీ ఎన్ వి నారాయణరెడ్డి ఒక ప్రకటనలోస్తూ మేనేజిమెంటు ప్రభుత్వ సలహాను పాటించి బోనసును చెల్లించేవరకు పరిస్థితి మారదన్నారు ప్రభుత్వం మేనేజిమెంటు తనవిధంగా వైఖరిని కనబరిస్తేగాని సమ్మెనోటీసును జారీచేయాలనే నిర్ణయాన్ని యూనియన్ తుదకు పరిశీలించదని అయిన పేర్కొన్నారు

నికావాల్ దుర్సంఘటన

విచారకరమైనదని రాజాఘుజ్జఫరలీఖాన్

న్యూఢిల్లీ, మే 11

జమ్ము సరిహద్దుగ్రామం నికావాల్ వద్ద భారతీయులు పాకిస్థానీయుల మృతికి కారణభూతమైన కాల్పుల వంటి సంఘటనలు జరుగకుండా ఉండడానికి భారత పాకిస్థాన్ దేశాలమధ్య గల యావత్తు సమస్యల పరిష్కరించబడడమే మార్గాంతరమని ఇండియాలోని పాక్ హైకమీషనర్ రాజాఘుజ్జఫరలీఖాన్ నేడన్నాడు శనివారం నాటి సంఘటనపై ఆయన విచారాన్ని వెల్లడించాడు న్యూఢిల్లీలో ఉభయ ప్రధానుల సమావేశం జరుగనున్న పరిస్థితుల్లో యీ దుర్సంఘటన జరుగడం మరీ విచారకరమని ప్రస్తావించి ఆయన ఎన్ పరిశీలకుల నివేదిక అందగానే అలాంటి చర్యలు తిరిగి జరుగకుండా కట్టుదిట్టాలు చేయబడగలవని ఆయన అన్నారు

ప్రజలు యీ సంఘటనవల్ల ఉద్రిక్తులుకారాదని ఆయన కోరారు

నిన్న సాయింత్రం నికావాల్‌సంఘటనపట్ల నిరసనగా ఢిల్లీపాకు 2 మైళ్ల మంది పాక్ హైకమీషనర్ కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిగాయి

ప్రభుత్వ గ్రంథాలయాలకు ప్రచురణల సరఫరా

హైద్రాబాద్, మే 11

భారతదేశంలోని ప్రధాన కళాశాలలు పరిశోధనా సంస్థల కోసం 1 54 మార్చి 20వ తేదీవరకు తమ ప్రచురణలన్నిటిని మోర్కు ప్రతినొక్కదాన్ని కలకత్తా నేషనల్ లైబ్రరీకి, భారతప్రభుత్వం ప్రచురించు ఇతరమూడు గ్రంథాలయాలకు పంపవలసి ఉంటాయి

ప్రకాశనలెవరైనా ఈ ప్రకారం చేసి ఉండని పక్షంలో 1955 మే 19వ తేదీలోగా తమ ప్రచురణలన్నిటిమోర్కు ప్రతినొకదానిని కలకత్తా నేషనల్ లైబ్రరీకి పంపవలెనని లేనిచో ప్రభుత్వ గ్రంథాలయాలకు పుస్తకముల పంపిణీ శాసనంయొక్క 5వ సెక్షన్‌క్రిందజారు ప్రాసిక్యూట్ చేయబడుతారు ఈ చట్టం 1954 మే 20వ తేదీనుంచి అమలులోకి వచ్చింది

ఆఫీసు ఉపయోగానికై ప్రచురించబడినవి విగా, ఇతర ప్రభుత్వ ప్రచురణలన్నిటిని అదేవిధముగా కలకత్తా నేషనల్ లైబ్రరీకి పంపవలెను.

శ్రీ దేశముఖ్ వద్దకు పారిశ్రామికుల రాయబారం

రాష్ట్ర పరిశ్రమలకు సంబంధించిన సమస్యల వివరణ

హయిద్రాబాదు, మే 11

హయిద్రాబాదు కామర్స్ చేంబర్ తరఫున వానుదేవనాయక్ కామర్స్ పరిశ్రమల ఫెడరేషన్ పక్షాన ముకుందదాస్ మోహనలాల్ మలాని, రాష్ట్ర మునెమ్ముల యజమానుల సంస్థకు సంబంధించి బంకట్‌లాల్ అద్రూశా, హయిద్రాబాదు కిరానా మర్చంట్సు సంస్థ పక్షాన దమాన దంపు కాలనకు సయ్యదుమున్నుసుకారు నిన్న కేంద్రాధికారి శ్రీ చింతామణి దేశముఖ్‌ను కలిసి స్టేట్ బ్యాంకు భవిష్యత్తు ఆదాయపుపన్ను అప్పుకంపన్ను రాష్ట్రములో పరిశ్రమలు మొదలయినతరువాతి గురించి చర్చించారు

రాష్ట్రములోని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా స్టేటుబ్యాంకు స్థాయి, పని విధానమునకు సంబంధించినమార్పులను హయిద్రాబాదులో ఆర్థికాభ్యున్నతి దెబ్బతినకుండా అమలు జరుపబడడం జరగాలని భారతస్టేటుబ్యాంకు ప్రాంతీయ కార్యాలయం హయిద్రాబాదులో ఎర్పాటుకావాలని దాని డైరెక్టరేట్‌లో స్థానిక ప్రతినిధులు కూడా ఉండాలని యీ ప్రతినిధివర్గం కోరినది

పరిశ్రమల విషయములో టెక్నికల్ పరిశ్రమల, అభివృద్ధిమాత్రమే ప్రభుత్వం చేపట్టి ప్రజోపయోగ సర్వీసులు రక్షణపరిశ్రమలు, వీటికి సంబంధించిన అనుబంధ పరిశ్రమలు ప్రయివేటు పెట్టుబడిదారులకు వదలాలనీ కూడా వీరుకోరారు-

రాష్ట్రానికి సన్నిధి అధికం కావించబడి రాష్ట్రపరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేకశ్రద్ధవహించాలని కేంద్రమిచ్చే సహాయం చాలడంలేదని ప్రస్తుత పరిశ్రమల భారాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి స్తోమతలేదని కాగా హయిద్రాబాద్ రాష్ట్రంలో కేంద్రం కొన్ని భారీయెత్తు జాతీయ పరిశ్రమలను రెండో పంచవర్ష ప్రణాళికలో ఒక కేంద్ర సెక్టరుగా ఏర్పాటుచేయాలనీ వీరు శ్రీ దేశముఖ్‌కు తెలిపారు

అమ్మకం పన్ను సమానస్థాయిలో ఉంచాలని ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ కేంద్ర కార్యాలయం హయిద్రాబాద్‌లో ఏర్పాటు చేయాలనీకూడా వీరుకోరారు క్రొత్త పరిశ్రమలకు వరదతి సౌకర్యాలు కల్పించడమేకాక, ప్రస్తుతపరిశ్రమలకు లాభసాటి ధారుల్లో నడిపేందుకు అవకాశాలు ఎర్పరచాలని కూడా వీరు కోరారు

అమ్ముకం పన్ను సమానస్థాయిలో ఉంచాలనీ